**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 09-03-2025 | సంపుటి : 11 | సంచిక : 56 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

అరకు కాఫీ..మరో స్టార్ బక్స్ కావాలి

మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం

మార్కాపురంలో మహిళా దినోత్సవంలో సిఎం చంద్రబాబు







ఒంగోలు,మార్చి8 మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. వారుఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డాయని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. మహిళలు పారిశ్రామికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. వారు వ్యాపారంలో రాణించేలా 24 సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ కావాలన్న ఆకాంక్షను వెల్లడించారు.. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని చంద్రబాబు ధరించారు. పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను ప్రారంభించారు. చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు. అనంతరం ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

## ఆడవాళ్ల జోలికి వస్తే...అదే చివరి చూపు

వారి రక్షణకు ప్రత్యేకంగా యాప్ తీసుకొచ్చాం

మహిళల రోణలో రాజీలేదన్న సిఎం చంద్రబాబు




ఒంగోలు,మార్చి8: ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్.. అదే మీకు చివరి రోజు అవుతుందని అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. ఆడబిడ్డల భద్రత కోసం ప్రత్యేకంగా యాప్ తీసుకువచ్చాం జాగ్రత్త అని హెచ్చరించారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నా కుటుంబంతో పాటు వ్యాపారంలో భువనేశ్వరి పాత్ర కీలకం. హెరిటేజ్ సంస్థని భువనేశ్వరి డెవలప్ చేశారని ప్రశంసలు కురిపించారు.. ఇక, నా తల్లి పడిన ఇబ్బందులు మహిళలు పడకూడదనే దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశానని గుర్తుచేసుకున్నారు.. గంజాయి, డ్రగ్స్ తాగి ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం. మహిళలను నెక్ట్స్ లెవెల్ కి తీసుకెళ్తా. గత ఐదేళ్లు మహిళలు స్వేచ్ఛగా మాట్లాడిన పరిస్థితి లేదు.

## సమాజ నిర్మాణలో అసలైన శిల్పి..స్త్రీమూర్తి

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృషి

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



అమరావతి,మార్చి8: సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేదుకు అవసరమైన అండదండలు అందిస్తుందని అన్నారు. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి 11.5 లక్షల మందికి దాదాపుగా రూ.4 వేల కోట్ల ప్రయోజనాలు కలిగించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్యనిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారని కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకాల ద్వారా అతివలు అధిక శాతం లబ్ది పొందారని పవన్ కల్యాణ్ చెప్పారు. 'స్త్రీ సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలు చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల మూలంగా మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై అవగాహన మెరుగవుతోంది. అతివలు ఆర్థికంగా బలోపేతం అయితే కచ్చితంగా ప్రతి కుటుంబం తద్వారా సమాజం బహుముఖంగా సంపన్నం అవుతుంది. ఈ క్రమంలోనే వారి రక్షణ బాధ్యతలు కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకుంటుంది. సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాం. మహిళల రక్షణ, సంక్షేమం మా ప్రభుత్వ బాధ్యత' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు

పార్లమెంటరీ నిబంధలనే అసెంబ్లీలు పాటిస్తాయి

ప్రపంచ భాషలతో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

మనమిత్రతో ప్రజలకు సౌకర్యాలు చేరువ చేశాం

ఇండియాటుడే కాన్‌క్లేవ్‌లో మంత్రి నారా లోకేశ్




న్యూఢిల్లీ,మార్చి8 శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యా బలంలో పదిశాతం ఉండాలని ఐటిశ్శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను తాము ఎలా ఉల్లంఘిస్తామని ప్రశ్నించారు. జగన్‌కు ప్రతిపక్ష హోదాపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఇండియాటుడే నిర్వహించిన కన్‌క్లేవ్‌లో లోకేశ్ మాట్లాడారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనమిత్ర పథకం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆంధప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు.విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆంధప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహదపడుతుందని అన్నారు.

## మహిళల భద్రతకు తొలి ప్రాధాన్యం

మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

గుంటూరు,మార్చి8):అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల పూర్తి భద్రతకి ఎన్డీయే



కూటమి ప్రభుత్వంలో వంద శాతం చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లోనూ శిక్షణ పొందాలి అని సూచించారు. సర్వైకల్, బ్రెస్ట్ క్యాన్సర్ టెస్టింగుల కోసం త్వరలో ప్రత్యేక కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టబోతున్నాం.. వాట్సాప్ ద్వారా రెండు వందల సేవలు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది..

## ఈ ప్రపంచంలో అత్యంత సంపన్నుడను నేనే.. మహిళా దినోత్సవంలో మోదీ




నవ్‌సరి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళందరికీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళాభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, ఆడకూతుళ్ల ఆశీస్సులు తన లైఫ్ అకౌంట్‌లోకి వచ్చిచేరాయని, నిరంతరం వారి ఆశీస్సులు పెరుగూతునే ఉన్నాయని, ప్రపంచంలో తనకంటే ధనవంతుడు మరొకరు లేరని మోదీ అన్నారు. మహిళా దినోత్సవంలో భాగంగా గుజరాత్ లోని నవసరి జిల్లాలో జి-సఫల్, జి-మిత్రతో సహా పలు పథకాలను ప్రధాని ప్రారంభించారు. లఖ్‌పతి దీదీలతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, మహిళా దినోత్సవం రోజు గుజరాత్ సఫల్, గుజరాత్ మిత్రా పథకాలను ఇక్కడి నుంచే ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. అనేక పథకాల సొమ్మును నేరుగా బ్యాంక్ అకౌంట్లలోకే బదిలీ చేస్తున్నామన్నారు. "ఈరోజు నారీలోకానికి అంకితమైన రోజు. మహిళల నుంచి స్ఫూర్తి పొందాల్సిన రోజు. వారి నుంచి ఎంతోకొంత నేర్చుకోవాల్సిన రోజు. ఈరోజు నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడనని గర్వంగా చెప్పుకుంటున్నాను. కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, ఆడకూతుళ్లు నిరంతరం ఆశీస్సులు అందజేస్తున్నారు. నాకంటే సంపన్నుడు ఈ ప్రపంచంలోనే లేరు" అని మహిళల హర్షధ్వానాల మధ్య మోదీ చెప్పారు. ఐదుగురు లఖ్‌పత్ దీదీలను లఖ్‌పతి దీదీ సర్టిఫికెట్లను మోదీ ప్రదానం చేశారు.ప్రధానమంత్రి ఈ సందర్భంగా జి-సఫల్ (జీవనోపాధిని పెంచే అంత్యోదయ కుటుంబాల కోసం గుజరాత్ పథకం), జి-మిత్ర పథకాలను ప్రారంభించారు. జి-మిత్ర పథకం కింద గ్రామీణ జీవనోపాధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పని చేస్తున్న స్టార్టప్‌లకు ఆర్థక సాయం అందిస్తారు. జీ-సఫల్ పథకం కింద అంత్యోదయ కుటుంబాలకు చెందిన ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఆర్థిక సాయం, వ్యవస్థాపక శిక్షణ అందిస్తారు.

# సంపాదకీయం

ఆదివారం 09-03-2025

## భారత్ ఆధీనంలోకి పీఓకే !

పాకిస్తాన్ ఇప్పుడో సమస్యల పుట్ట. ప్రజలకు మూడు పూటలా తిండి పెట్టే పరిస్థితి లేదు. కనీస అవసరాలు తీర్చే అవకాశాలు లేవు. ఇది సరిపోదన్నట్టుగా పాలు పోసి పెంచిన ఉగ్రవాదం ఆ దేశంపైనే తిరగబడుతున్న పరిస్థితి. అది కూడా సరిపోదన్నట్టుగా అణచివేస్తున్నారంటూ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు ప్రభుత్వంపై విరుచుకుపడున్నారు. మరే దేశానికైనా ఇన్ని సమస్యలుంటే పరిష్కారాల కోసం పాలకులు పని చేస్తారు. ఎలాగోలా ఆ కష్టాల నుంచి దేశాన్ని బటయపడేస్తారు. కానీ, పాకిస్తాన్ పాలకులకు మాత్రం దేశంలో ఎన్ని సమస్యలు ఉన్నా వాటన్నింటికీ ఒక్కటే సొల్యూషన్. అదే కశ్మీర్.! రాజకీయంగా పబ్బం గడుపుకోడానికి కశ్మీర్ అంశం వారికో అక్షయ పాత్రలా మారింది. ఇప్పుడు కూడా అదే చేసి ఇండియాతో చీవాట్లు తింది. మరో వైపు క్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌కు అప్పగిస్తే కశ్మీర్ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్. లండన్ పర్యటనలో ఖలిస్తాన్ వేర్పాటువాదులు ఆయన కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నించడంపై విదేశాంగశాఖ మండిపడింది. తమ దేశంలో ఇలాంటి అరాచకాలు సహించేది లేదని ఖలిస్తాన్ వేర్పాటువాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించింది. లండన్ పర్యటనలో ఒకేసారి అటు ఖలిస్తాన్ వేర్పాటువాదులు , ఇటు కశ్మీర్ వేర్పాటువాదులకు ధీటైన సమాధానం ఇచ్చారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ . కశ్మీర్ సమస్యకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందని ప్రశ్నించిన పాక్ జర్నలిస్ట్‌కు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి దొంగిలించిన కశ్మీర్ భూభాగాన్ని తిరిగి ఇచ్చినప్పుడే ఈ సమస్యకు తుది పరిష్కారం లభిస్తుందన్నారు.ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్ముకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు జైశంకర్. అంతేకాకుండా అక్కడ అసెంబ్లీ ఎన్నికలను కూడా విజయవంతంగా ముగించినట్టు చెప్పారు. కశ్మీర్ ప్రజలకు ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయాన్ని అందించినట్టు ప్రకటించారు. జైశంకర్ పర్యటన సందర్భంగా లండన్‌లో ఖలిస్తాన్ వేర్పాటువాదులు మళ్లీ రెచ్చిపోయారు. జైశంకర్ కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నించారు. జైశంకర్ కారు ముందు భారత త్రివర్ణ పతాకాన్ని అవమానించారు. ఈ ఘటనపై విదేశాంగశాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది . భద్రతా లోపాలు బయటపడ్డాయిని , అరాచకశక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసంది.లండన్ లోని ఛారమ్ హౌస్‌లో అధికారిక సమావేశాలు ముగించుకున్న జైశంకర్ బయటకు వచ్చారు. అదే సమయంలో ఖలిస్థానీ వాదులు అక్కడ ఆందోళన చేపట్టారు. ఖలిస్తాన్ జెండాలతో నిరసన తెలిపారు. ఓ దుండగుడు విదేశాంగ మంత్రి కారు వద్దకు దూసుకొచ్చాడు. అతడి చేతిలో భారత జాతీయ జెండా ఉండగా దాన్ని అవమానించేలా ప్రవర్తిస్తూ నినాదాలు చేశాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వెంటనే అతడిని పట్టుకున్నారు. ఖలిస్తాన్ అనుకూల వాదులను లండన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బ్రిటన్ విదేశాంగశాఖ కూడా ఈ వ్యవహారంపై స్పందించింది. శాంతియుత నిరసనలకు మాత్రమే తమ దేశం అనుమతిస్తుందని , హింసకు పాల్పడితే సహించేది లేదని ఖలిస్తాన్ వాదులను బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరించిందిపాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో కీలక చర్చ జరుగుతోంది. అప్పుడే ఆ దేశ మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం సారాంశం మన కశ్మీర్‌లో ప్రజల హక్కుల కోసం పాక్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందని చెప్పడం. అంతేకాదు, కశ్మీర్‌లో ప్రజలు ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకునేందుకు వీలుగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనీ.. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని తీర్మానం చేశారు. ఆ తీర్మానా న్ని ఆ దేశ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది కూడా. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే ఆ తీర్మానాన్ని అక్కడి విపక్షాలు బాయ్‌కాట్ చేశాయి. ఇదే సమయంలో ఐక్యరాజ్యసమితిలో చర్చ సందర్భంగా పాకిస్తాన్ తీరుపై భారత ప్రతినిధి నిప్పులు చెరిగారు. గతేడాదే కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఎన్నుకోడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారనీ, కొత్తగా ఓటింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. కశ్మీర్‌పై పనికి మాలిన ఆరోపణలు మానేసి పాకిస్తాన్ తన అంతర్గత సమస్యలపై ఫోకస్ పెట్టాలని గడ్డి పెట్టారు.కశ్మీర్‌పై పాకిస్తాన్ తీర్మానం విషయానికి వస్తే.. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలు చేయాలనేది దాని అసలు పాయింట్. కాని, అందులో అసలు పాయింటే లేదు. ఒక్కసారి చరిత్రలోకి వెళితే ఆ క్లారిటీ పాకిస్తాన్‌కు వస్తుంది. కశ్మీర్ ఒకప్పుడు స్వతంత్ర సంస్థానం. 1947లో బ్రిటిష్ పాలన ముగిశాక సంస్థానాలపై సర్వాధికారాలు వాటి ప్రభువుల చేతికి వచ్చాయి. భారత్, పాకిస్తాన్ విభజన జరిగిన తర్వాత పూర్వపు సంస్థానాల్లో ఏది ఎటు చేరాలన్న ప్రశ్న వచ్చింది. తమ సంస్థానం భారత్, పాక్ రెండింట్లో ఏ దేశంలో కలిసేదీ నిర్ణయించే అధికారం ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్టు సంస్థానాధీశులకి ఇచ్చింది. ఆ ప్రకారం జమ్మూ కశ్మీర్ మహారాజు హరిసింగ్ నిర్ణయం చేసేలోపే పాకిస్తాన్ దుర్మార్గంగా దండెత్తించింది. జనావాసాలను కబళిస్తూ పాక్ సైన్యం శ్రీనగర్ దరిదాపులకు వచ్చేసింది. ఆ దశలో కశ్మీర్ మహారాజు హరిసింగ్ తన రాజ్యాన్ని భారత్‌లో చట్టబద్ధంగా, యథావిధిగా విలీనం చేశారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడైతే భారత్‌లో విలీనమైందో, దాని ప్రాదేశిక సమగ్రతను రక్షించటం భారత ప్రభుత్వ బాధ్యతైంది. ఆ వెంటనే కశ్మీర్‌లోకి దూసుకొస్తున్న పాక్ సైన్యాన్ని అడ్డుకునేందుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రంగంలోకి దిగింది.పాకిస్తాన్ ఆక్రమించుకున్న ఒక్కో ప్రాంతాన్నీ సాధించుకుంటూ ఆర్మీ ముందుకు కదిలింది. మరికొన్ని రోజులు అదే పోరాటం జరిగితే ప్రస్తుతం పీవోకేగా చెబుతున్న ప్రాంతం అప్పుడే ఇండియాలో అంతర్భాగమై ఉండేది. కానీ, అలా జరగలేదు.

# కర్ణాటక రాష్ట్రములోభక్త బృందాలతో సమన్వయ సమావేశం

శ్రీశైలం(విజయసారథి):శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు మార్చి 27 నుండి 31వ తేదీ వరకు జరుగనున్నాయి. ఉగాది పర్వదినం 30.03.2025 రానున్నది.ఈ ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రం నుండి ముఖ్యంగా ఉత్తర కర్ణాటక ప్రాంతం నుండి మహారాష్ట్రలోని షోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల భక్తులు తరలివస్తారు. వీరిలో పలు ప్రాంతాల భక్తులు పాదయాత్రతో శ్రీశైలం రావడం విశేషం.ఈ సందర్భంగా శనివారం కర్ణాటక రాష్ట్రములోని విజయపుర (బీజాపూర్) నగరములో భక్త బృందాలు మరియు స్వచ్ఛందసేవా సంస్థలతో సమన్వయ సమావేశం జరిగింది.ఈ సమన్వయ సమావేశాన్ని పురస్కరించుకుని విజయపుర నగరములో దేవస్థానం ధర్మ ప్రచార రథంతో శోభాయాత్ర నిర్వహించబడింది. అదేవిధంగా ఈ సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం జరిపించబడుతోంది.కాగా ఈ రోజు ఉదయం విజయపుర నగరంలోని సిద్దేశ్వరస్వామి ఆలయం, దానమ్మదేవి ఆలయం, శంకరలింగ దేవస్థానం, కాళమ్మ ఆలయం నుంచి గాంధీ సర్కిల్ మార్కెట్ మీదుగా శోభాయాత్ర జరిపించబడింది.ఈ శోభాయాత్రకుముందుగా శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్దరామ శివాచార్య మహాస్వామివారు ప్రచార రథంలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు.కాగా ప్రత్యేకంగా వంద మందికి పైగా మహిళలు కలశాలను ధరించి ఈ శోభాయాత్రలో పాల్గొనడం విశేషం.శోభాయాత్ర అనంతరం కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతంలోని పలు భక్తసంఘాలు, పాదయాత్ర బృందాలు. మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో దేవస్థానం శనివారం మధ్యాహ్నం సిద్ధేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రత్యేకంగా సమన్వయ సమావేశాన్ని నిర్వహించింది.శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్దరామ శివాచార్య మహాస్వామివారు కూడా ఈ సమావేశంలో పాల్గొని అనుగ్రహభాషణం చేశారు.ఈ సందర్భంగా జగద్గురు పీఠాధిపతి వారు ప్రసంగిస్తూ దేవస్థానం వారు భక్తుల సౌకర్యార్థమై ఆయా దర్శన ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. ఉగాది ఉత్సవాలలో ప్రతీరోజు వేలాది మంది భక్తులు ఆలయానికి రావడం జరుగుతోందన్నారు. భక్తులు అధికసంఖ్యలో ఉంటున్న కారణంగా ఉత్సవాల రోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం ఉండదన్నారు.ఈ కారణంగా ఉత్సవరోజులలో దేవస్థానం వారు శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరుగుతోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భక్తుల సౌకర్యార్థమై దేవస్థానం ఈ విధానాన్ని అనుసరించడం జరుగుతోందన్నారు.అయినప్పటికీ ఉత్సవాలకు ముందు 10 రోజులపాటు అనగా 17.03.2025 నుంచి 26.03.2025 వరకు రోజుకు నాలుగు విడతలుగా దేవస్థానం వారు నిర్దిష్ట వేళలో స్పర్శదర్శానానికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు.భక్తులు దేవస్థానం నిర్దేశించిన రోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని చేసుకోవచ్చునని అన్నారు.205 పీఠాధిపతివారు మాట్లాడుతూ భక్తులందరు కూడా సంయమనం పాటిస్తూ శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవాలన్నారు. అదేవిధంగా దేవస్థానం కల్పించిన ఆయా సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా భక్తులందరు కూడా దేవస్థానానికి సహకరించాలన్నారు. పాదయాత్ర చేసే భక్తులు ఆరోగ్యంపట్ల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మరియు ఉత్సవాలు విజయవంతం చేసేందుకు భక్తులందరూ కూడా సహకరించాలన్నారు.అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సమావేశానికి పంపిన ప్రసంగపాఠాన్ని శ్రీశైలప్రభ సహాయ సంపాదకులు శ్రీ కె.సత్యబ్రహ్మాచార్య కన్నడలో అనువదించి తెలియజెప్పారు.ఈ ప్రసంగంలో శ్రీశైలక్షేత్ర సంస్కృతీ సంప్రదాయాలలో కన్నడ ప్రాంతానికి ఎంతో విశిష్టస్థానం ఉందని తెలుపుతూ, కన్నడ భక్తులు శ్రీభ్రమరాంబాదేవివారిని తమ ఆడపడుచుగా, శ్రీమల్లికార్జునస్వామివార్లను తమ అల్లునిగా భావిస్తారన్నారు.ఇటీవల కాలంలో 11 రోజులపాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఎంతో వైభవంగా జరిపించబడ్డాయని, ఇదే పంథాలో ఉగాది మహోత్సవాలను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఎప్పటి వలే కాలిబాట మార్గములో భక్తులకు దేవస్థానం మంచినీటి సరఫరా మొదలైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారుముఖ్యంగా కాలిబాటలో వచ్చే భక్తులకు అవసరమైన మంచినీరు, మార్గమధ్యంలో దాతల సహకారంతో అన్నదాన ఏర్పాట్లను చేస్తున్నట్లుగా పేర్కొన్నారు.సామాన్య భక్తుల సౌకర్యార్థం క్షేత్రపరిధిలోని ఆరుబయలు ప్రదేశాలలో విశాలమైన చలువ పందిర్లను వేయడం జరుగుతుందని, భక్తులందరు ఈ చలువపందిర్లలో సేద తీరవచ్చున్నారు.అదేవిధంగా క్షేత్రంలో పలుచోట్ల స్నానపు గదులను, మూత్రశాలలను, మరుగుదొడ్లను భక్తులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. భక్తులు వీటిని వినియోగించుకోవచ్చునని పేర్కొన్నారు.ఇక పాతాళగంగలో నీటిమట్టం తగ్గే అవకాశం ఉన్నందున పాతాళగంగలోనూ, క్షేత్రపరిధిలో పలుచోట్ల షవరుబాతులకు (జల్లు స్నానాలకు) ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.ఉగాది మహోత్సవాలలో పలు భక్తబృందాల వారు క్షేత్రపరిధిలో అన్నదానాలు చేయడం జరుగుతోందన్నారు. అన్నదానం చేసే భక్త బృందాల వారికి దేవస్థానం తరుపున సంపూర్ణ సహాయ సహకారాలను అందించడం జరుగుతోందన్నారు.ఈ సమావేశంలో శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, సహాయ కార్యనిర్వహణాధికారి జి. స్వాములు, పర్యవేక్షకులు ఆర్. మల్లికార్జున, సహాయ సంపాదకులు కె. సత్య బ్రహ్మాచార్య, పలువురు అర్చకస్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.



# మంత్రాలయంలో బిజెపి విస్తృతస్థాయి సమావేశం

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## పార్టీ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయాలి



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయంలో నియోజకవర్గ కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి మరియు బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ హాజరయ్యారు.ముందుగా బిజెపి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రామకృష్ణ కి గజమాలతో ఘనంగా పురుషోత్తం రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూబిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయాలని అన్నారు.ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 164 సీట్లను ప్రజలు గెలిపించడం జరిగిందన్నారు.ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు అహర్నిశలు కూటమి ప్రభుత్వం కృషి చేస్తూ ఉందని అన్నారు.జగన్ కి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని అదేవిధంగా ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష ఓదను కోరుకోవడం జగన్ అవివేకం అనరు.అన్నారు.ఇంతకుముందున్న వైసిపి ప్రభుత్వం లో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ రాష్ట్ర అభివృద్ధి శూన్యంగా మారిందిని అన్నారు.అందువలన రాష్ట్రంలో బిజెపి జనసేన టిడిపి కూటమి పార్టీలకు ప్రజలు ఇంత గొప్ప విజయాన్ని అందించారు అని అన్నారు.జిల్లాలో మరియు మండలాలలో బిజెపి నాయకులకు మరియు కార్యకర్తలకు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని వాటినంటిని పరిష్కరించే దిశగా మేం పని చేస్తామని పురుషోత్తం రెడ్డి మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంత్రాలయం మండల అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి,కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న,కోసిగి మండల అధ్యక్షులు రాముడు మరియు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి అదేశాల మేరకు వారి సోదరులు రామకృష్ణారెడ్డి రఘునాథ్ రెడ్డి తెలుగింటి ఆడపడుచులకు మాతృసమానులైన మహిళామణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలియచేసి శాలువా పూల మాలతో సత్కరించారు.2025-26 వార్షిక బడ్జెట్లో మహిళ శిశు సంక్షేమం కోసం ఎన్నడూ లేని విధంగా మన కూటమి ప్రభుత్వం 4,332 కోట్ల రూపాయలను కేటాయించడం ద్వారా వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు.అనంతరం ఎన్.రఘునాథ్ రెడ్డి ఎన్.రామకృష్ణారెడ్డి మరియు పెద్దకడబూరు మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న మాట్లాడుతూ మహిళ దినోత్సవం జరుపుకోవటం అనవాయితీ కాదు ఇది సమాజ బాధ్యత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పనిచేస్తుంది. మహిళలకు,ఆస్తిలో వాటా కల్పించడం నుంచి విద్య,ఉద్యోగాల్లో, రాజకీయాలో, రిజర్వేషన్లు కల్పించడం వరకు మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఎన్నో చేసి ఫలితాలను సాధించిన విషయం తెలిసిందే. తాజాగా అలాగే దీపం పథకం 2 స్కీమ్ కింద 90.1 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించాం. అలాగే ఎన్టీఆర్ భరోసా పించన్లు అంగన్వాడీ సెంటర్లు బలోపేతం లాంటి చర్యలతో పేద మహిళల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. మహిళాభివృద్ధతోనే సమాజాభివృద్ధి అని బలంగా నమ్మి పనిచేస్తున్నాం. మీ భద్రత గౌరవం సాధికారత కట్టుబడి ఉన్నామని తెలియజేస్తూ మరొక్క మారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు.




# స్పేస్ ఎక్స్‌కు ప్రయోగించిన కాసేపటికే పేలిన రాకెట్..

## ఉల్కాపాతాన్ని తలపించిన బ్లాస్టింగ్

న్యూఢిల్లీ, మార్చి 8, )ప్రముఖ బిలియనీర్ ఎలాన్ మస్క్ తన వ్యాపారా సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ పోతున్నారు. ఈ క్రమంలో 2030 నాటికి అంగారకుడిపై నివాసం ఏర్పాటు చేసుకోవాలన్న లక్ష్యంతో ప్రయోగాలు చేస్తున్నారు. ఇందుకు స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో వ్యోమ నౌకలు, రాకెట్లు తయారు చేస్తున్నారు. ఇటీవలే ప్రైవేటు వ్యక్తులను అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. తాజాగా స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌షిప్ రాకెట్ ప్రయోగంలో విఫలమైంది. ఈ రాకెట్, దాని ఎనిమిదో పరీక్షలో భాగంగా, టెక్సాస్ లోని బోకా చికా నుంచి గగనంలోకి ఎగిరింది. అయితే, అంతరిక్షంలోకి ప్రవేశించిన కొద్ది సమయంలోనే రాకెట్ పేలిపోయి ముక్కలైంది. ఈ పేలుడు శకలాలు దక్షిణ ఫ్లోరిడా మరియు బహమాస్‌లోని ప్రాంతాల్లో పడ్డాయి, ఇది దాదాపు 500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ సంఘటన వల్ల విమాన సేవలకు కొంత అంతరాయం కలిగింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ప్రయోగం చంద్రుడు, అంగారక గ్రహాలపైకి మానవ సహిత ప్రయాణాల సామర్థ్యాన్ని పరీక్షించడానికి, అలాగే డమ్మీ ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించినది. అయితే, ఈ ఏడాదిలో ఇది రెండో విఫలమైన ప్రయోగం కావడం గమనార్హం. జనవరి 2025లో జరిగిన స్టార్‌షిప్?7 ప్రయోగంలో కూడా రాకెట్ పేలి, శకలాలు కరేబియన్ సముద్రంలోని టర్క్స్ మరియు కైకోస్ దీవులపై పడ్డాయి. తాజాగా స్టార్‌షిప్ రాకెట్ ఇప్పటివరకు ఎనిమిది పరీక్షలను ఎదుర్కొంది. వీటిలో మే 2021లో జరిగిన ఎస్ఎన్?15 టెస్ట్ ఫ్లైట్ మాత్రమే పాక్షికంగా విజయవంతమైంది. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాకెట్‌గా పేరొందిన స్టార్‌షిప్ 123 మీటర్ల (403 అడుగులు) ఎత్తుతో నాసా యొక్క శాటర్న్?ఎ రికార్డును అధిగమించింది. దీని నిర్మాణానికి స్పేస్‌ఎక్స్ సుమారు 830 కోట్ల రూపాయలు వెచ్చించింది. ఈ రాకెట్‌ను అంగారకుడు మరియు చంద్రుడిపైకి మానవులను చేర్చే లక్ష్యంతో రూపొందించారు.విఫలమైనప్పటికీ, స్పేస్‌ఎక్స్ ఈ పరీక్షలను 'వేగంగా విఫలమై, వేగంగా నేర్చుకోవడం' అనే విధానంలో భాగంగా చూస్తోంది. ఈ సంఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ దర్యాప్తు చేస్తోంది.తదుపరి ప్రయోగాలకు అనుమతి ఈ దర్యాప్తు ఫలితాలపై ఆధారపడి ఉంటుంది.

# ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపం ? అస్తిత్వాన్ని సమర్థంగా చాటిన మహిళా శక్తి!'

'తిరుపతి(విజయ సారథి):గ్రేట్ విజన్ సొసైటీ ఆధ్వర్యంలో తిరుపతి లో ఉన్న గాయత్రి డిగ్రీ కాలేజీలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శ్రీమతి శృజన, శ్రీ శశికుమార్, ట్రెజరర్ కాగితి రమేశ్, ప్రోగ్రామ్ మేనేజర్ జి. బిల్వాణి, వాలంటీర్లు సుధారాణి, ఎల్. శ్రావణి, పి. హేమ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మహిళా అధ్యాపకులు తమ జీవిత అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా నీరజ మేడం, అనురాధ మేడం, శ్రీజన మేడం, ప్రసన్న మేడం, అమర మేడం, వేదవల్లి మేడం, సత్యవేణి మేడం, రోహిణి శంకర్ మేడం, లావణ్య గ్రేస్ మేడం తమ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ మహిళల శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని ఉద్దీపింపజేశారు.మహిళలు సమాజంలో ఎంతో గొప్ప పాత్ర పోషిస్తున్నారు. వారి సంకల్పం, శ్రమ, ప్రేమ, త్యాగం ఎప్పటికీ మరిచిపోలేనివి. ఒక కుటుంబాన్ని నడిపించే శక్తి మహిళలలో ఉంటే, ఒక సమాజాన్ని, ఒక దేశాన్ని అభివృద్ధి చేసే సామర్థ్యము కూడా మహిళలకే ఉంది. ఈ ప్రత్యేక రోజున, మహిళల విజయాలను గుర్తించి, వారిని గౌరవించడం మన అందరి బాధ్యత.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి వి యస్ బాబు గారి ఆదేశాల మేరకు సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు శశికుమార్, లీగల్ అడ్వైసర్ కాగితి రమేష్ లు మహిళా సాధికారత గురించి చర్చిస్తూ, మహిళలు తమ కలలను సాధించేందుకు మరింత ధైర్యంగా ముందుకు సాగాలని హితబోధించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలకు సహాయంగా ఉండి, వారికీ సమాన అవకాశాలు కల్పించాలి. మహిళల విజయమే సమాజ ప్రగతికి మార్గం.అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తో పాటు సంస్థ జ్ఞాపిక, ప్రశంసా పత్రములు అందచేశారు. ముందుండి కార్యక్రమం జయప్రదం చేసినందులకు శ్రీమతి శృజన, శ్రీ శశికుమార్, ట్రెజరర్ కాగితి రమేశ్, ప్రోగ్రామ్ మేనేజర్ జి. బిల్వాణి, వాలంటీర్లు సుధారాణి, ఎల్. శ్రావణి, పి. హేమ లకు కృతజ్ఞతా భినందనలు తెలియచేశారు.




# పాక్, ఆఫ్గన్ లకు అమెరికా వెళ్లడం కష్టమే

న్యూఢిల్లీ, మార్చి 8, అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్‌దుందుడుకు నిర్ణయాలతో అందరినీ భయపెడుతున్నారు. ఇప్పటికే నెల రోజుల పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో కొన్నింటిని అక్కడి కోర్టులు నిలిపివేశాయి. అయినా ట్రంప్ మాత్రం దూకుడు తగ్గించడం లేదు.

# రెండు ఎమ్మెల్సీ స్థానాలకు బీఆర్ఎస్ పోటీ

హైదరాబాద్, మార్చి 8, తెలంగాణలో ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ పోస్టుల్లో రెండు పోస్టుల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ సిద్ధమయినట్లు తెలిసింది. ఎర్రవెల్లిలో నేతలతో జరిగిన సమావేశంలో ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్లారిటీ ఇచ్చినట్లు తెలిసింది. కాంగ్రెస్ ను ఇరకాటంలో పెట్టాలంటే రెండుస్థానాల్లో పోటీ చేయాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. నిజానికి ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానం బీఆర్ఎస్ కు దక్కుతుంది. ఎమ్మెల్యే కోటాకు జరిగే ఎన్నికలు కావడంతో బలాబలాలను పరిశీలిస్తే బీఆర్ఎస్ కు ఉన్న బలాన్ని బట్టి ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సులువుగా గెలుచుకుంటుంది. అయితే కాంగ్రెస్ ను రాజకీయంగా ఇబ్బందుల్లో పెట్టేందుకు రెండో స్థానంలో కూడా పోటీ చేయాలని భావిస్తున్నారు.ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేయాలంటే పది మంది ఎమ్మెల్యేల సంతకాలతో ప్రతిపాదించాల్సి ఉంటుంది. అయితే బీఆర్ఎస్ కు అంత బలం ఉండటంతో ఇద్దరి చేత నామినేషన్ వేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. 21 మంది సభ్యులుంటే ఒక స్థానం గెలుచుకునే వీలుంది. బీఆర్ఎస్ కు సాంకేతికంగా ఒక స్థానం మాత్రమే లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు జంప్ కావడంతో పాటు ఇద్దరిని గెలిపించుకునే బలం లేకపోయినా పోటీకి దిగి కాంగ్రెస్ పార్టీని కొంత మేరకు కంట్రోల్ లో పెట్టాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో రెండు స్థానాలకు ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్లు చెబుతున్నారు. ఈ నెల 10వ తేదీలోగా నామినేషన్ దాఖలు చేయాల్సి ఉండటంతో అభ్యర్థులు రేపు నామినేషన్లు వేసే అవకాశముంది.. అందులో ఒక స్థానానికి సత్యవతి రాథోడ్ పేరు ఖరారయిందని తెలిసింది. సత్యవతి రాథోడ్ తో పాటు మరో స్థానానికి దాసోజు శ్రావణ్ పేరు కూడా పరిశీలనకు వచ్చినట్లు తెలిసింది. అయితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. దాసోజు శ్రావణ్ కు గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చినా అది దక్కకపోవడంతో తనకు ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. కానీ కేసీఆర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అయితే బెటరని, బీఆర్ఎస్ గొంతును బలంగా మండలిలో వినిపిస్తారని, సామాజివర్గాల సమీకరణల ప్రకారం కూడా ప్రవీణ్ కుమార్ బెస్ట్ అని భావిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ ముగ్గురి పేర్లలో రెండింటిని ఈరోజు, రేపట్లో అధికారికంగా బీఆర్ఎస్ ప్రకటించే అవకాశముంది.

# లగచర్ల ఘటనపై కిం కర్తవ్యం

మహబూబ్ నగర్, మార్చి 8, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. మొదట్లో హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల నుంచి ఆమోదం లభించింది. సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను హైడ్రా పడగొట్టడంతో ప్రజల నుంచి సానుకూలత వ్యక్తం అయింది. కానీ అదే హైడ్రా ఇతర నిర్మాణాల మీద పడినప్పుడు.. ఆక్రమణలను తొలగించినప్పుడు మాత్రం ప్రజలనుంచి తీవ్ర నిరసన వ్యక్తం అయింది. అందువల్లే హైకోర్టు హైడ్రా అధిపతి రంగనాథ్ ను ప్రశ్నించింది. ఇలాంటి చర్యలు ఇంకోసారి తీసుకుంటే బాగుండదని మండిపడింది. అమీన్పూర్ చెరువు, ఇతర ఆక్రమణల విషయంలో హైడ్రా వ్యవహరించిన తీరు హైకోర్టు ఆక్షేపణలకు కారణమైంది. ఇది ఒక రకంగా ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారిందిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల, హకీంపేట ప్రాంతంలో భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించింది. ఏర్పాటు చేయబోయే ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా కొంతమంది ఉద్యమాలు చేశారు. అయితే ఇందులో చాలామంది భారత రాష్ట్ర సమితికి చెందినవారు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. వారే కలెక్టర్ పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నది. అయితే అక్కడ పారిశ్రామిక కారిడార్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అనేక పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి.. ఇక ఆయా ప్రాంతాలలో భూసేకరణ జరుగుతున్నప్పుడు ప్రజలు ఆందోళనలు చేశారు. ఆ సమయంలో పలువురిపై కేసులు నమోదయ్యాయి. హైకోర్టు లగచర్ల ప్రాంతంలో, హకీంపేట ప్రాంతంలో భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేస్తూ తీర్పు ఇవ్వడంతో ప్రభుత్వానికి ఒక్కసారిగా షాక్ తగిలింది. ఈ ప్రాంతాలలో ఏర్పాటు చేయబోయే కంపెనీలకు భూములు ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం రైతులను కోరింది. వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తామని.. కంపెనీలలో ఉద్యోగాలు కూడా కల్పిస్తామని ప్రభుత్వం పేర్కొన్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. అయినప్పటికీ కొంతమంది దీనిని వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో.. హైకోర్టు ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. హైకోర్టు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందని ఆసక్తికరంగా మారింది. గతంలో ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళన చేయడంతో.. ప్రభుత్వం పారిశ్రామిక కారిడార్ అనే విధానాన్ని తెరపైకి తెచ్చింది. ఇప్పుడు దీనిని కూడా రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది చూడాల్సి ఉంది.

# ఈ ప్రభుత్వం కి నీటి ప్రణాళిక లేదు. జల విధానం తెలియదు

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేటప్రభుత్వం కి నీటి ప్రణాళిక లేదు. జల విధానం తెలియదు. నీళ్లు ఇవ్వాలన్నా కనీస సోయి ధ్యాసా లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం ఇది. డబ్బులు దోచుకోవడం ఒక్కటే తెలుసు సీఎం కి. కమిషన్లు తో కాలం వెల్లడిస్తున్నారు. రాష్ట్రంలో 20 శాతం




కమిషన్లు దండుకుంటున్నారు. స్వయంగా సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా లు చేస్తున్నారు. కాంట్రాక్టర్లు ఆత్మహత్య లు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని ప్రజలు అనుకుంటున్నారు. ప్రజలు ఆగ్రహం గా వున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలి. తెలంగాణ లో కమీషన్ల దందా ఆపాలి. పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు లకు మాత్రమే బిల్లు లు చెల్లిస్తున్నారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చింది. దీనిపై ఆర్థిక మంత్రి సమాధానం చెప్పాలి. శ్వేత పత్రం విడుదల చేయాలి. ఇవి అన్ని అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తుతం. ప్రాజెక్టు లాల్లో నీళ్లు ఉండి కూడా కాంగ్రెస్ నాయకుల అజ్ఞానం వల్ల పొలాలకు నీళ్లు రావడం లేదు. గోదావరి కృష్ణా .లాల్లో సరిపడా నీళ్లు వున్నా ఇవ్వడం చేతకావడం లేదు పాలకులకు. ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నాయి. అయినా ప్రభుత్వం కి సోయి లేదు. కరంట్ కూడా సరిగా ఇవ్వడం లేదు. 2014 కంటే ముందు ఉన్న పరిస్థితి లు మళ్ళీ వచ్చాయి.

# బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్



హైదరాబాద్, మార్చి 8, )తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎన్ అధినేత కేసిఆర్ ఏడాది గ్యాప్ తరువాత అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమైయ్యారనే వార్త బిఆర్ ఎస్ క్యాడర్ లో మాంచి జోష్ నింపింది. అవును మీరు వింటున్నది నిజమే , ఈ నెల 12వ తేది నుండి జరగనున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరైయ్యేందుకు కేసీఆర్ నిర్ణయించుకున్నారట. సరిగ్గా ఏడాది క్రితం బడ్జెట్ సమావేశాలకు అసెంబ్లీకి వచ్చినా , అది ఒక్కరోజే , అలా బడ్జెట్ అవ్వగానే, ఇలా మీడియా పాయింట్ లో మాట్లడి వెళ్లిపోయారు. అది మొదలు ఆ తరువాత అసెంబ్లీ వైపే కన్నెత్తి చూడలేదు గులాబి బాస్ . కానీ సారి అలా కాదట, అది కొత్త ప్రభుత్వం కాబట్టి వదిలేశాం , ఇప్పుడు అలా కాదు..గులాబి గట్టిదెబ్బ ఎలా ఉ ంటుందో చూపిస్తామంటున్నారట కేసిఆర్. తాజాగా క్యాబినేట్ నిర్ణయంతో అసెంబ్లీ సమావేశాల తేదీలు ఖరారైయ్యాయి. ఈనెల 12వ తేది నుండి 27వ తేది వరకూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగబోతు న్నాయి. ఈనేపథ్యంలో సమావేశాల మొదటి రోజునుండే ఈసారి కేసీఆర్ హాజరు కాబోతున్నారని సన్నిహితుల చెప్పేశారట. గత ఏడాది బడ్జెట్ అవ్వగానే రావడం కాకుండా ఈసారి బడ్జెట్ లో లోపాలు, కేటాయింపులను ఎత్తిచూపడంతోపాటు ,పెండింగ్ ప్రాజెక్టుల మొదలు ఆరు గ్యారంటీల వరకూ అసెంబ్లీలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చుక్కలు చూపించాలని ఫిక్స్ అయ్యారట కేసిఆర్. ఇప్పటి నుండి క్యాడర్ కు సంకేతాలు ఇవ్వడం తోపాటు అధికార పార్టీని ఇరుకున పెట్టే వ్యూహాలకు పదునుపెట్టార పెద్దాయన.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఎక్కువశాతం ఫామ్ హౌస్ నుండే పార్టీని నడిపిస్తున్న కేసిఆర్. గత ఏడాది మూడు సార్లు మాత్రమే తెలంగాణ భవన్ లో పార్టీనేతలు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించారు. రెండు వారాల క్రితం జరిగిన పార్టీ సమావేశంలో ఇకపై ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అంతేకాదు అన్ని గమనిస్తున్నాని , నేను కొడితే దెబ్బ ఎలా ఉంటదో చూపిస్తానంటూ హాట్ కామెంట్స్ తో బిఆర్ ఎస్ క్యాడర్ లో కొత్త జోష్ నింపారు. అలా దాదాపు తక్కువ సందార్భాల్లో మాత్రమే బయటకు వస్తూ, అరుదుగా మాత్రమే మాట్లడుతున్న కేసీఆర్ పై గత కొంత కాలంగా అధికార కాంగ్రెస్ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లడాలి కేసిఆర్ అంటూ ఆ పార్టీ మంత్రులు బహిరంగ సవాలు విసురుతున్నారు. ఎవరు ఇంతలా టార్గెట్ చేసినా , వ్యూహాత్మక మౌనం వహించిన కేసిఆర్ ఇప్పుడు అసెంబ్లీకి వెళ్లాల్సిన టైమొచ్చిందని ఫిక్సైయ్యాట .ఆరు గ్యారెంటీల అమలులోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పథకాలు అమలు ప్రారంభించినా, లబ్ధిదారుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. నిరుద్యోగుల ఆందోళనలు,రైతుల సాగునీటి కష్టాలు, ఆర్థిక భారంతో రైతు ఆత్మహత్యలు, ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టులు ఇలా వీటికితోడు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన 420హామీలు ఇలా ఇవన్నీ నిలదీయాల్సిన సమయం ఇదేనని భావించిన గులాబి బాస్ రాబోయే అసెంబ్లీ సమావేశలు వేదికగా దూసుకుపోనున్నారటఇదిలా ఉంటే కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదంటూ హైకోర్టులో ఇప్పటికే పిటీషన్ దాఖలైయ్యింది. అనర్హత వేటు కూ?డా వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో ఇక డుమ్మా కొట్టడం అన్ని విధాలా అనుకూలం కాదనే రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. అయితే బిఆర్ స్ కేడర్ నుండి విభిన్న వాదనలు విపిస్తున్నాయి. కేసిఆర్ వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు అసెంబ్లీలో దిగజారి మాట్లడతారు, దూరంగా ఉంటే మంచదని కొందరంటుంటే, కాదు కేసిఆర్ రావాలి, రేవంత్ ప్రభుత్వాన్ని అసెంబ్లీనే నిలదీయాలనివర్గం నేతలు భావిస్తున్నారట. మొత్తానికి ఎవరి అభిప్రాయం ఉన్నా కేసిఆర్ మాత్రం అసెంబ్లీకి ఈసారి కచ్చితంగా వస్తు న్నారని ఆయన సన్నిహితులు తేల్చేశారు.

# కొంప ముంచిన చెల్లని ఓట్లు

కరీంనగర్, మార్చి 8, ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంరంభం ముగిసింది. కాని గెలుపోటములపై మాత్రం అన్ని పార్టీ శిబిరాల్లో సుదీర్ఘ సమీక్షలు ప్రారంభమయ్యాయి. టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్, ఖమ్మం స్థానాలను గెల్చుకున్నబీజేపీ, కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో మాత్రమే చావు తప్పి కన్ను లొట్టపోయిందని విమర్శ పార్టీ అధినాయకత్వాన్నిఆలోచనలో పడవేసింది. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే కాదు, కనీసం రెండు, మూడు ప్రాధాన్యత ఓట్లతోనైనా నిర్ధేషించిన 1,11,672 ఓట్లు (50% + 1) మ్యాజిక్ ఫిగర్ ను అందుకోలేక, మెజార్టీ ఓటుతో ఎలాగోలా బీజేపీ అభ్యర్థి గెలిచారని అనిపించుకున్నారనే అపవాదు మూటగట్టుకున్నారు. ఐతే ఎన్నికలు పూర్తైనా తరువాత గెలిచిన పార్టీ ఎలా గెలిచామో, ఓడినా పార్టీ ఎలా పరాజయం పాలయ్యామనే విషయాలపై అంతర్గత పార్టీ శ్రేణులతో విశ్లేషించుకోవడం సర్వసాధారణమేకాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ ఎన్నికల్లో పార్టీ ఎందుకు ఓడిపోయిందో లోతుగా అధ్యయనం చేసే పనిని ప్రారంభించింది.పార్టీ అభ్యర్థి ఓటమికి గల కారణాలను, ప్రధాన పాత్ర పోషించిన అంశాలు ఏమిటి.? అనే వాటిపై అంతర్గత సర్వేకు పూనుకుందిఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ ఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వనందున పార్టీ ఈ గెలుపోటములపై పార్టీ నాయకుల నుంచి శ్రేణులు సైతం పట్టించుకోలేదు. కానీ గ్రాడ్యుయేట్ ఎంఎల్సి ఎన్నికల అభ్యర్థిత్వంలో పార్టీ సమర్థవంతమైన అభ్యర్థిని ఎంచుకున్నప్పటికీ, ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ స్థానాన్ని కోల్పోయింది. కాబట్టి పార్టీ దీనిని తీవ్రంగా పరిగణిస్తోంది. పార్టీ ఈ ఫలితానికి కారణాలపై వివిధ కోణాలలో విశ్లేషించాలని నిర్ణయించుకుంది. కాబట్టి పార్టీ సుప్రీం నాయకులు, పార్టీ అభ్యర్థితో పాటు ఎన్నికల్లో బాధ్యతలు తీసుకున్న నాయకులతో పాటు కేడర్‌ను అందుకు గల కారణాలను అడుగుతోంది. తదుపరి ఎన్నికలలో పార్టీ ఇమేజ్‌పై ఈ ఎన్నిక ప్రభావం చూపుతుందని పార్టీ గట్టిగా భావిస్తోంది. అందుకే చర్యలకు పూనుకుంది.పోలైన మొత్తం ఓట్లలో 28,686 ఓట్లు చెల్లకుండా పోవడం ఫలితాలను తారుమారు చేశాయి. కాంగ్రెస్ అభ్యర్థికి వేసిన మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎక్కువ భాగం చెల్లకుండా పోయాయి. నాయకులు మరియు క్యాడర్ ఓటర్లను సరైన రీతిలో ఓటు వేసేలా ఎందుకు అవగాహన కల్పించలేకపోయారు. గ్రాడ్యుయేట్ ఓటర్లలో ఎక్కువ మంది ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేరనడానికి ఇది అతి ముఖ్యమైన సంకేతం. కానీ వారు తమ ఓటు సరైన విధంగా ఉపయోగించుకోలేక పోయారు. ఇది కేవలం ఎన్నికల నిర్వాహణ అధికారుల తప్పు మాత్రమే కాదు, పార్టీ క్యాడర్ కూడా అందుకు బాధ్యులేనని అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలకు వెళ్లే ముందు పార్టీ క్యాడర్ ఓటర్లు తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించే విషయంలో విఫలమైనట్లు తెలుస్తోంది. అయితే గ్రాడ్యుయేట్లు కనీసం ఈ ఎన్నికల్లో ఓటు సరైన విధంగా ఎలా వేయాలో తెలుసుకోలేక పోవడంతో కూడా కారణంగా భావిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఇది ఫలితాలపై పెద్ద ఎత్తున ప్రభావం చూపింది.పార్టీ కార్యకర్తలలో చాలా మంది విజయం కోసం అవిశ్రాంతంగా పోరాడారు. కొన్నిచోట్ల నాయకుల నుంచి వారికి సపోర్టు లభించకపోయినా పార్టీ అభ్యర్థి గెలవాలని ప్రయత్నం మాత్రం ఆపలేదు. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గం ఈ విషయంలో ఏం తప్పిదం జరిగిందో విశ్లేషించాలని పార్టీ నిర్ణయించుకుంది.

# అడగడుగునా ఉల్లంఘనలు...

మహబూబ్ నగర్, మార్చి 8, ఎస్సెల్బీసీ టన్నెల్ ప్రమాదానికి సంబంధించి కారణాలు ఇంకా తెలియలేదు.సంస్థ తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందా అన్న కోణంలో పలువురు నిపుణులు, ప్రతిపక్ష నాయకులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.అయితే దీనిపై ప్రభుత్వం కానీ, 'ఎస్ఎల్బీసీ'ని నిర్మిస్తున్న కంపెనీ కానీ స్పష్టమైన సమాధానం చెప్పలేదు.ఏదైనా ప్రాజెక్టులో సొరంగం నిర్మించేటప్పుడు ఆ ప్రదేశం ఎంత గట్టిగా ఉంది, నిర్మాణ సమయంలో పైనుంచి కూలిపోయే ప్రమాదం ఉందా అని రకరకాల పద్ధతుల్లో పరీక్షలు చేస్తారు.అయితే ఎస్ఎల్బీసీ సొరంగ నిర్మాణం జరుగుతున్నప్రాంతం టైగర్ రిజర్వు కాబట్టి, సంప్రదాయ పద్ధతుల్లో మట్టి పరీక్షలు సాధ్యం కాదని నిపుణులు అన్నారు.అయితే వేరే పద్ధతుల్లో ఆ పరీక్షలు నిర్వహించే వెసులుబాటు ఉందని పేరు చెప్పడానికి ఇష్టపడని నిపుణుడు ఒకరు తెలిపారు.ఇక్కడ పనులు ఆగిపోయి, తిరిగి ప్రారంభించేప్పుడు ఆ పరీక్షలు నిర్వహించలేదని.. హడావుడిగా పనులు ప్రారంభించారని బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు ఆరోపించారు.దాదాపు అదే అభిప్రాయం తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్ల సంఘం నాయకులు శ్యాంప్రసాద్ రెడ్డి వ్యక్తం చేశారు."షీర్ జోన్ విషయంలో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో పరీక్ష చేయించి, వారి సలహా ప్రకారం నడచుకున్నామని కంపెనీ అంటోంది. కానీ ఆ నిపుణులు చెప్పినట్టు చేశారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. అసలు ఆ నిపుణులు రాతపూర్వకంగా ఇచ్చారా లేదా? ఇచ్చింది వీరు పాటించారా లేదా? అసలు వారు చెప్పిన సమస్య ఏంటి? అన్నది తెలియాలి" అన్నారు శ్యాంప్రసాద్ రెడ్డి.గనుల తవ్వకాలు, సొరంగాల నిర్మాణంలో పనులు జరిగేప్పుడు బయటి వారు ఇచ్చే నివేదికలు, బయటి నిపుణుల సలహాలే కాకుండా, సొంతంగా కూడా కొందరు భూగర్భ శాస్త్రవేత్తలను నియమించుకుంటారు.అలాగే సేఫ్టీ సిబ్బంది ఉంటారు.ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులు రెండోసారి ప్రారంభించినప్పుడు ఈ సేఫ్టీ

## టన్నెల్ ప్రమాదంలో అంతులేని ప్రశ్నలు

సిబ్బంది లేరని కార్మికులు కొందరు బీబీసీ వద్ద ఆరోపించారు.టన్నెల్‌లో నీరు లీక్ అవడం కొత్త కాదు. ఐదేళ్ల నుంచి ఈ సమస్య ఉంది. ఆ నీటిని తోడుతున్నారు. ఎక్కడైతే లీకేజీ ఎక్కువ ఉందో అక్కడ పకడ్బందీగా నీరు లీకేజీ ఆపేలా చేసిన ఏర్పాటు నిలవలేదు.అక్కడ పెట్టిన కాంక్రీట్ గ్రౌటింగ్, పేర్చిన కాంక్రీట్ రిమ్ముల ఫ్రేమింగ్ ఊడి కిందపడిపోయాయి. సమస్య ఫలానా చోట ఉందని తెలిసీ దాన్ని సమగ్రంగా అరికట్టడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది' అని ఆరోపించారు.అయితే సహాయ చర్యలకు అది అడ్డంకిగా ఉంది. దీంతో ఆ యంత్రాన్ని కట్ చేసి తొలగించాలన్న సహాయక బృందాల ప్రతిపాదనకు కంపెనీ తొలుత అంగీకరించలేదని సహాయక బృందాల సభ్యులు ఒకరు బీబీసీకి చెప్పారు.దాని వల్ల సహాయక చర్యలు ఆలస్యమయ్యాయన్నది వారి ఆరోపణ.ఘటన జరిగిన నాలుగు రోజుల తరువాతే మెషీన్ కట్ చేయడానికి సంస్థ అంగీకరించిందని రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్న ఒకరు తెలిపారు.అయితే ఈ ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిరస్కరించారు. అక్కడి కార్మికులతో మాట్లాడినప్పుడు తమకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని వారు చెప్పారు.ఒకరిద్దరు కాకుండా, దాదాపు భిన్న విభాగాలకు చెందిన అయిదుగురు కార్మికులు ఈ విషయాన్ని ధ్రువీకరించారవీరంతా ఉత్తర భారతం నుంచి వచ్చి 15 నుంచి 20 వేల రూపాయల జీతాలకు పనిచేస్తున్న వారే.కాస్త పైస్థాయిలో ఉన్న కొందరికి మాత్రం జీతం సమయానికి అందినట్టు తెలుస్తోంది."మూడు నెలల నుంచి జీతం రాలేదు. ఇంటికి డబ్బు పంపలేదు. ఈ ప్రమాదం జరిగిన తరువాత భయపడి కొందరు వెళ్ళిపోయారు. అయితే ఈ కంపెనీ వారు జీతం ఆలస్యం చేసినా, ఎగ్గొట్టకుండా ఇస్తారనే నమ్మకం అయితే ఉంది" అని బీబీసీతో చెప్పారు ఒడిశాకు చెందిన ఒక కార్మికుడు.ఝార్ఖండ్ కార్మికులు చాలా మంది సైట్ నుంచి వెళ్లిపోయారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం పెంచి నిధుల కొరత లేకుండా చూసినా, జీతాలు ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు సమాధానం లేదు.ఇది కాకుండా, ప్రమాదం ముందు రోజు రాత్రి షిఫ్ట్ కార్మికులు నీరు లీక్ అవుతుందని చెప్పినట్టుగా బీబీసీ వద్ద సమాచారం ఉంది.కానీ కంపెనీ యాజమాన్యం తమ మాటను లెక్క చేయకుండా ఉదయం షిఫ్ట్ వారిని పంపినట్టు కార్మికులు ఆరోపించారు .ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది"ఈ మొత్తం ఘటనపై స్వతంత్ర థర్డ్ పార్టీ టెక్నికల్ ఆడిటింగ్ జరగాలి. అది కూ?డా అంతర్జాతీయ నిపుణులతో జరగాలి. ప్రమాదానికి కారణాలు తెలియాలి" అని నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

# స్థలాలు అమ్మకాలే దిక్కా...

హైదరాబాద్, మార్చి 8, తెలంగాణలో బీఆర్ఎస్ సుమారు పదేళ్లు అధికారంలో ఉంది. అప్పులు, సప్పులు చేసి ప్రజలకు కనిపించేలా అభివృద్ధి చేసింది. అయితే ఉద్యోగాల విషయంలో నిర్లక్ష్యం వహించడం, ఆ పార్టీ నేతల అరాచకాలు పెరిగిపోవడంతో 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరు గ్యారంటీ హామీలతోపాటు 420 హామీలు ఇచ్చారు. ఇవి కూడా ప్రజలను ఆకర్షించాయి. అయితే అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన నేతలు, ఇప్పుడు ఏడాది దాటినా మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ మినహా మరే హామీలు అమలుకావడం లేదు. ఇందుకు కారణం కూడా ఉంది. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు. దీంతో హామీల అమలుకు రేవంత్‌రెడ్డి సర్కార్ వెనకాముందు ఆలోచిస్తోంది. దీంతో విపక్షాలు ఎన్నికల హామీలపై నిలదీస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ సర్కార్ నిధుల సమీకరణపై దృష్టి పెట్టింది. నిధులు ఉంటే పథకాలు అమలు చేయవచ్చన్న ఆలోచనతో కీలక నిర్ణయం తీసుకుంది. గచ్చిభౌలిలోని 400 ఎకరాల భూమిని వేలం వేయాలని నిర్ణయించింది. ఈ భూమి హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి గ్రామంలో సర్వే నంబర్ 25(ఖ) పరిధిలో ఉంది. ఇది సైబరాబాద్‌లోని ఒక ప్రధాన వాణిజ్య మరియు ఐటీ కేంద్రంలో భాగం. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఈ వేలం ప్రక్రియను నిర్వహిస్తోంది, దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సుస్థిర మాస్టర్ ప్లాన్ లేఅవుట్‌ను రూపొందించి, దశలవారీగా భూమిని విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది.భూముల వేలం ద్వారా సుమారు 30,000 కోట్ల రూపాయల ఆదాయాన్ని సమీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నిధులను హామీలు నెరవేర్చడంతోపాటు కొత్త పథకాలు ప్రారంభించేందుకు, వివిధ అభివృద్ధి కార్యక్రమా కోసం ఉపయోగించనున్నారు. ఈ భూములు గతంలో ఏఓఉ భారత్‌కు సంబంధించినవిగా చెప్పబడుతున్నాయి. ప్రస్తుతం, ఈ ప్రాజెక్టు కోసం కన్సల్టెంట్‌లను ఎంపిక చేసేందుకు బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభమైంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు అవకాశం పోగొట్టుకున్న కాంగ్రెస్....

## -----ప్రజా సేవ చేసిన బీసి వ్యక్తికి దక్కని కాంగ్రెస్ టిక్కెట్...

చొప్పదండి,గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు అవకాశం కాంగ్రెస్ పార్టీ తప్పుడు నిర్ణయం వల్ల పోగొట్టుకుందని పలువురు విమర్శిస్తున్నారు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఆదిలాబాద్, జిల్లాలో జరిగిన గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగులకు, విద్యార్థులకు లక్షలాది రూపాయలు విలువచేసే జాబ్ కాంపిటీషన్స్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు ఎంతోమంది పేద ప్రజలకు సేవచేసిన త్యాగమూర్తి తన ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదిలి పెట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసి అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇస్తే తప్పకుండా గెలిచే వాడని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తప్పుడు నిర్ణయం వల్ల బీజేపికి లాభదాయకంగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొరకు అహర్నిశలు కృషి చేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి ప్రసన్న హరికృష్ణ గౌడ్ ను కాదని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కేటాయింపులో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన వర్గం బలోపేతానికి పాటుపడుతున్నాడని బీసి సామాజిక వర్గానికి సహకరించడం లేదని బీసి వర్గాలలో చర్చనీయాంశం అవుతోంది. పాటు పడకపోయినప్పటికి కేవలం డబ్బులు ఉన్నాయనే దృక్పథంతో టిక్కెట్ ఇచ్చారని గెలిచ కొందరు బీసి మేధావులు అంటున్నారు.

# ఫ్రీ బస్సు పథకం...జిల్లాకే పరిమితం




నెల్లూరు, మార్చి 8, కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం పై ఇచ్చిన మాటను తప్పనుందా?, తెలంగాణ లో ఈ పథకం కారణంగా ప్రభుత్వం పై తీవ్రమైన నెగిటివిటీ రావడాన్ని చూసి , మెల్లగా ఈ పథకానికి పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తుందా?, నేడు మంత్రి గుమ్మడి సంధ్య రాణిశాసన మండలి లో చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ 'ఉచిత బస్సు పథకం ఏ జిల్లాకు సంబంధించిన మహిళలు, ఆ జిల్లాలో పర్యటించడానికి మాత్రమే. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు పర్యటించడానికి కాదు, అలా మేము ఎప్పుడూ చెప్పలేదు' అంటూ ఆమె చెప్పుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఇలా చేయలేదు. మహిళలకు తెలంగాణ లో ఒక చోట నుండి మరో చోటకు ఎక్కడికి వెళ్లినా ఉచితమే. దీని వల్ల లాభాలు కంటే నష్టాలే ఎక్కువ జరిగాయి. ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయి.అందుకే పథకం ఎప్పటి నుండి అమలు చేయబోతున్నారు అనే దానిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఈ పథకం పై ప్రభుత్వం విధి విధానాలు ఎలా ఉండబోతుందో ఈరోజు మంత్రి వ్యాఖ్యలతో అర్థం అవుతుంది. సూపర్ 6 లో ప్రస్తుతం సామజిక పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ పథకాలు అమలు అయ్యాయి. మిగిలిన పథకాలలో అత్యంత కీలకమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటివి మే నెల నుండి ప్రారంభించబోతున్నట్టు ఇప్పటికే అసెంబ్లీ లో పలు మార్లు కూటమి నేతలు అధికారికంగా ప్రకటించారు. మరి ఎంతమేరకు ఈ పథకాలను అమలు చేస్తారు?, ఇచ్చిన మాట మీద నిలబడుతారా లేదా అనేది చూడాలి. ఆరు నెలలు జనాలు కూడా ఈ పథకాల గురించి అడగలేదు. కొత్త ప్రభుత్వం కదా, కాస్త సర్దుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఉన్నారు. కానీ ఆరు నెలల తర్వాత ఈ పథకాలు గురించి అడగడం మొదలు పెట్టారు, జనాల్లో నెగెటివిటీ పెరిగింది.ఉచిత బస్సు ప్రయాణం పై ప్రభుత్వం మీద గట్టి ఒత్తిడి జనాలు చేయడం లేదు కానీ, 'తల్లికి వందనం' పథకం పై మాత్రం చాలా గట్టి ఒత్తిడి చేస్తున్నారు. ఎందుకంటే మాజీ సీఎం జగన్, ప్రభుత్వాన్ని స్థాపించిన ఆరు నెలలకు ఈ పథకాన్ని ప్రారంభించాడు. కానీ కూటమి ప్రభుత్వానికి ఆరు నెలలు దాటి 9 వ నెలలోకి అడుగుపెడుతుంది. బడ్జెట్ లో ఈ పథకానికి 9 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించారు. మే నెలలో ఒక కుటుంబం లో ఎంతమంది అమ్మాయిలు ఉంటే అంత మందికి 15 వేల రూపాయిలు ఇస్తామంటూ చెప్పుకొచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని అమలు చేస్తే కూటమి కి తిరుగు ఉండదు. చేయకపోతే మాత్రం ఘోరమైన నెగటివిటీ ని ఎదురుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన నెగటివిటీ ఉందని రీసెంట్ గా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అందరికీ అర్థమైంది, కూటమి ప్రభుత్వం ఆ స్థాయికి వెళ్లకుండా జాగ్రత్త పడుతుందో లేదో చూడాలి.

## అనంతలో పెట్రోల్ మోసం

అనంతపురం మార్చి 8, మనం పెట్రోల్ బంకులోకి వెళ్లి ట్యాంకులో పెట్రోల్ కొట్టించుకుంటాం. ఇప్పుడు ఎవరూ లీటర్లలో కొట్టించుకోవడం లేదు. వంద .. రెండు వందలు అని లెక్కవేసి కొట్టించుకుంటున్నారు. ఇక్కడే అతి పెద్ద స్కాంకు పెట్రోల్ బంకుల యజామాన్యాలు తెరలేపాయి. లీటర్‌కు 60 నుంచి 100 ఎంఎల్ వరకూ ఎక్కువ రీడింగ్ వచ్చేలా డిస్పెన్సర్ చిప్‌లను రీ ప్రోగ్రామించి చేసి కోట్లు కొట్టేస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఈ మోసం వెలుగు చూసింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ , లీగల్ మెట్రాలజీ అధికారులు సంయుక్తంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెట్రోల్ బంకుల పైన దాడులు చేశారు. ఈ సందర్భంగా తనిఖీలు చేయడంతో నయా మోసం బట్టబయలైంది.



అనంతపురం నగరంలోని జయలక్ష్మి ఆటో కేర్, ఎస్ పి అండ్ సన్స్, విజయ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ పంపులు డిస్పెన్సింగ్ యూనిట్ (డియూ)కి చిప్ నీ అమర్చి వినియోగదారులకు తక్కువ పెట్రోల్ అంటగట్టి ఏడాదిలో కోట్లకు కోట్లు కొల్లగొడుతున్నట్లుగా గుర్తించారు. 2023 సంవత్సరం కంటే ముందు తయారి అయినడియూ యూనిట్ ను ఓపెన్ చేయాలంటే ఓటీపీ అవసరం లేదు. 2023 సంవత్సరం తర్వాత తయారి అయిన డియూ యూనిట్ ఓపెన్ చేయాలంటే 22 అంకెలు గల ఓటీపీ వస్తుంది. అందులో 11 అంకెలు డీలర్ కు, 11 అంకెలు కంపెనీ టెక్నీషియన్ కు వస్తుంది. మొత్తం 22 అంకెలు ఎంటర్ చేస్తేనే మెషిన్ ఓపెన్ అవుతుంది. ప్రతి కంపెనీకీ జిల్లాకు ఒకరు లేదా ఇద్దరు టెక్నీషియన్లు ఉంటారు. వినియోగదారులు బాటిల్స్ లో కాని క్యాన్ లలో గాని పెట్రోల్ నింపమని అడిగినపుడు డిస్పెన్సరింగ్ యూనిట్ 2 ఆన్, ఆఫ్ రిమోట్ ద్వారా పనిచేసే మెకానిజం ద్వారా మెషిన్ ను కంట్రోల్ చేసి, సరైన కొలతలతో నింపుతారు. మిగతా వాహనాలు వచ్చినప్పుడు మాత్రం.. తక్కువ మొత్తంలో పెట్రోల్ పోస్తున్నారు. సాధారణంగా లీగల్ మెట్రాలాజి అధికారులు ప్రతి సంవత్సరం పెట్రోల్ పంపులను తనిఖీ చేసి సీలు వేయడం జరుగుతుంది. విజిలెన్స్ ఽ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు లీగల్ మెట్రాలాజి అధికారులు తనిఖీ నిమిత్తం వెళ్ళినప్పుడు లీగల్ మెట్రాలాజి వారు వేసిన సీళ్లు వేసినట్లుగానే వున్నాయి, కాని లోపల టాంపరింగ్ జరిగినట్లు అధికారులు గుర్తించారు. పెట్రోల్ డీజిల్ పంపులకు లోపల డీయూ ప్లైజర్ బోర్డులను ట్యాంపరింగ్ చేసి కొత్తగా ప్రోగ్రామింగ్ చేసిన చిప్ ను అమచినారు. ఇందులో టుఖేయిం కంపెనీకి చెందిన డిస్పెన్సివ్ యూనిట్ ను వాడుతున్నారు. మిషిన్ లో ఏర్పాటు చేసిన బోర్డులను ట్యాంపరింగ్ చేయడం వలన ఒక లీటర్ పెట్రోల్ డీజిల్ కు సుమారుగా 60 ఎం.ఎల్ నుంచి 100 ఎశ్రీ తక్కువ వచ్చే విధంగా ప్రోగ్రాం లో అమర్చిన చిప్ పని చేస్తుంది. లీగల్ మెట్రాలజి సిబ్బంది వేసిన సిళ్ళు వేసిన తేది నుండి తనిఖీ చేసిన తేదికి పెట్రోల్ బంకులలో సరాసరి 25 లక్షల లీటర్ల డీజల్ / పెట్రోల్ పంపుల నుండి అమ్మకాలు జరుగగా, ఈ లెక్కన ఒక సంవత్సరానికి 2,50,000 లీటర్ల డీజల్ / పెట్రోల్ తక్కువగా వేసి దాదాపుగా రెండుకోట్ల యాభై లక్షల రూపాయల మేరకు వినియోగదారులను మోసగించినారు. ఇది ఒక పెట్రోల్ పంపు నుంచి మాత్రమే ఇంత స్థాయిలో ప్రజలు మోసపోనట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా డిజిల్/పెట్రోల్ వినియోగదారులు వాహనాలు బంకు వద్దకు రాగానే, చిప్ అమర్చిన ఆజ వద్దకు వెళ్ళండి అని చేతులు ఊపి ఆ పంపు వైపునకు మళ్ళిస్తారనీ అధికారులు చెబుతున్నారు. ఈ ఘరానా మోసం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.

## నిమ్మనపల్లె మండలంలో మహిళపై అత్యాచారం


**మహిళా దినోత్సవం ముందు రోజే ఘటన**

**అత్యాచారం జరిగిన వారం రోజుల తర్వాత వెలుగులోకి**

అన్నమయ్యమహిళపై అత్యాచారం జరిగిన ఘటన మహిళా దినోత్సవం ముందు రోజు వెలుగులోకి రావడం శుక్రవారం రాత్రి నిమ్మనపల్లె మండలంలో తీవ్ర కలకలం రేపుతోంది. ఎస్సై తిప్పేస్వామి తెలిపిన వివరాల మేరకు.. అన్నమయ్య జిల్లా, మదనపల్లె నియోజకవర్గంలోని, నిమ్మనపల్లె మండలం, తవలం పంచాయతికి చెందిన మహిళ (26)పాలు పోయడానికి గత నెల28 రాత్రి ఊరి సమీపానికి పాలడిపోకు వెళ్ళింది. పాలు పోసి తిరిగి ఇంటికి వస్తుండగా దారి కాసిన నల్లమోళ్లపల్లెకు చెందిన నాగేంద్ర, సురేంద్ర లు బలవంతంగా చెట్ల పొదల్లోకి లాక్కెల్లి ఒకరు తరువాత మరొకరు అత్యాచారానికి పాల్పడ్డారన్నరు. అనంతరం కొట్టి బావిలోకి తోస్తుండగా చంపద్దని బ్రతిమలాడి ప్రాణాలను దక్కించుకుని వెళ్లిపోయిందన్నారు.. ఎవరికైనా చెబితే నీతో పాటు నీ భర్తను కూడా చంపు తామని బెదిరించడంతో భయపడి మిన్న కుండిపోయినట్లు బాధితురాలే తెలిపిందన్నారు. ఘటన సమాచారం తెలుసుకున్న ఎస్ఐ తిప్పేస్వామి శుక్రవారం గ్రామానికి చేరుకొని బాధితురాలని విచారించి ఆమె ఫిర్యాదు మేరకు నిధితులపై అత్యాచారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## చంద్రబాబు మాటల్లో అంత అర్థమా

**లోకేశ్ కు బాధ్యతలేనా**



విజయవాడ, మార్చి 8,ఒక్కోసారి నేతల నుంచి వచ్చే మాటలకు అర్థాలు వేరుగా ఉంటాయి. అనుకోకుండా వచ్చినా అవి కొన్నిసార్లు నిజమవుతాయి. అదే సమయంలో తమకంటూ నేతలకు ఒక స్పష్టత ఉంటుంది. అందుకే రాజకీయాల్లో అనుభవం ఉన్న నేతలు ఏం మాట్లాడినా అందులో గూఢార్థాలు దాగి ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ సభలో చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ పుస్తకావిష్కరణ సభలో చంద్రబాబు చేసిన కామెంట్స్ పైనే నేడు పార్టీలోనూ, రాజకీయంగా చర్చ జరుగుతుంది. ఈ సమాశంలో దాదాపు మూడు దశాబ్దాల తర్వాత దగ్గుబాటి, చంద్రబాబు నాయుడు కలసి ఒకే వేదికను పంచుకున్నారు. దగ్గుబాటి పుస్తకావిష్కరణ సభలో... తొలుత విశాఖలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ తనకు, చంద్రబాబు కు మధ్య వైరం ఉందని అందరూ అనుకుంటారని, అందులో వాస్తవం ఉందని, అలాగని జీవితాంతం వైరంతోనే ఉండాలా? అని ప్రశ్నించారు. ఎల్లకాలం పరుషంగా ఉండాలా? అంటూ ఆయన అన్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుని ఆనందంగా ఉన్నానన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఇద్దరం కలసి మెలసి ఉండటవే అందరికీ కావాల్సిందన్నారు. తన పుస్తకావిష్కరణకు పిలిచిన వెంటనే చంద్రబాబు రావడం సంతోషంగా ఉందని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. తాను కుటుంబంతో ఉల్లాసంగా గడుపుతున్నానని దగ్గుబాటి వెంకటేశ్వరరావు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తనను కలసి నప్పుడు తాను ఆయనను అడిగానని, ఎలా టైం పాస్ అవుతుందని తాను అడిగానని అన్నారు. రాజకీయం నుంచి తప్పుకున్న తర్వాత ఎలా కాలం గడుస్తుందని ప్రశ్నించానన్నారు. తనకు కూడా ఆ పరిస్థితి వస్తే ఎలా? అని ఆలోచించి ముందుగా ప్లాన్ చేసుకోవాలని ఆయనను ఈ విషయం అడగాల్సి వచ్చిందని అన్నారు. అయితే అందుకు తాను ఆనందంగా ఉండటానికి చాలా విషయాలు దగ్గుబాటి వెంకటేశ్వరరావు చెప్పారని, ఇక తనకు కూడా ధైర్యం కలిగిందని అన్నారు.సాధారణంగా రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకున్నా జనంలో ఉండటమే మేలని, దానికి విశ్రాంతి ఉండదన్న చంద్రబాబు నాయుడు ఏ రాజకీయ నేతకైనా ఎప్పటికైనా రిటైర్ మెంట్ తప్పదని, అదే సమయంలో ప్రజాసేవకు విశ్రాంతి తీసుకోవాల్సిన పనిలేదని అందుకు వెంకయ్యనాయుడు నిదర్శనమని తెలిపారు. అన్న చర్చ నాయకుల్లో మొదలయింది. చంద్రబాబు నాయుడు ఏడు పదులు వయసు దాటినా నేటికీ ఉల్లాసంగా ఉంటారు. ఆయన ఫిట్ నెస్ తో మరో దశాబ్దకాలం పాటు రాజకీయం చేసే వీలుంది. అయితే తనయుడికి బాధ్యతలను అప్పగించాలనే చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారా? లేక అన్యాపదేశంగా ఆయన నోటి నుంచి వచ్చాయా? అన్నది మాత్రం తెలియకున్నా ఇప్పుడు టీడీపీతో పాటు మిగిలిన సోషల్ మీడియాల్లో ఈ మాటలు వైరల్ గా మారాయి. చంద్రబాబు మరో మూడు దశాబ్దాల పాటు పార్టీకి, రాష్ట్రానికి సేవలందించాలని నేతలు కోరుకుంటున్నారు. మరి చంద్రబాబు ఈ మాట ఎందుకన్నారన్నది మాత్రం పార్టీ నేతల్లో కొంత చర్చ జరుగుతూనే ఉంది. ఇప్పటికే పార్టీ బాధ్యతలను నారా లోకేశ్ అంతా తానే అయి చూసుకుంటున్నారు. దీంతో కావాలనే అన్నారని కొందరు పోస్టులు పెడుతున్నారు.

## 8 కోట్లతో షర్మిల బెజవాడలో ఇల్లు

విజయవాడ మార్చి 8, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇకపై ఆంధ్రప్రదేశ్ నుంచే పార్టీ కార్యక్రమాలు నడిపించనున్నారు. దాని కోసం విజయవాడలో ఇంటిని కొనుగోలు చేశారు. "ఆమె పూర్తిగా హైదరాబాద్‌లోనే ఉంటున్నారు క్యాడర్‌కు అందుబాటులో లేరు" అంటూ ప్రత్యర్థుల చేస్తున్న ఆరోపణలకు చెక్ పెట్టారు. ఇకపై పూర్తిగా విజయవాడలోనే ఉంటూ రాజకీయాలలు చేయబోతున్నారు. వైఎస్ షర్మిల పిసిసి అధ్యక్షురాలుగా పదవి చేపట్టిన నాటి నుంచి విజయవాడలో తగిన నివాసం కోసం వెతుకుతున్నారు. అయితే అటు ఆమె కుటుంబం నివాసం ఉండడంతోపాటు పార్టీ ముఖ్యలను కలిసేందుకు వీలుగా ఉండే ఇల్లు దొరకడం కష్టమైంది. చివరికి పోరంకి రోడ్‌లో కామినేని హాస్పిటల్ సమీపంలో ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న విల్లాను షర్మిల కొనుగోలు చేశారు. అటు సెక్యూరిటీ పరంగానూ కూడా ఇది ఎలాంటి ఇబ్బంది లేదని షర్మిల సన్నిహితులు చెబుతున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ఇల్లు షర్మిలకు చాలా బాగా నచ్చిందని అంటున్నారు. ఈ డూప్లెక్స్ విల్లా నుంచే ఇకపై షర్మిల కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల జోరు పెంచబోతున్నారు. త్వరలోనే హైదరాబాద్ నుంచి విజయవాడకు మకాం మార్చేయనున్నారు షర్మిల. ఈ విల్లాను ఎనిమిది కోట్లు ఖర్చు పెట్టి కొన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంపై షర్మిల దృష్టి పెట్టారు. ఒకవైపు కూటమి, రెండోవైపు వైసీపీ ఉన్నప్పటికీ రెండూ కేంద్రంలో బీజేపీతో సన్నిహితంగా ఉంటున్నాయి. కాబట్టి వాటికి ఒక ఆల్టర్నేటివ్‌గా కాంగ్రెస్‌ని బలోపేతం చేయాలనేది షర్మిల ఆలోచనగా ఉంది. అందుకే రెండు పార్టీలపై వీలుచిక్కినప్పుడల్లా ఫైర్ అవుతూ ప్రజల్లోకి దూసుకెళ్లేందుకు యత్నిస్తున్నారు. వైసిపి నుంచి బయటకు వచ్చే నాయకులను కాంగ్రెస్ వైపు ఆకర్షించడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు షర్మిల. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అధినాయకత్వం షర్మిలపై విశ్వాసం ఉంచిందని ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ఉగాది తర్వాత విజయవాడ నుంచే రాజకీయం నడపడానికి షర్మిల రెడీ అవుతున్నారు. షర్మిల విజయవాడలో ఉండకుండా అతిథిలా వచ్చి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సొంత పార్టీ నేతలే విమర్శలు చేస్తున్నారు. నేరుగా మీడియా ముందుకు రాకపోయిన గుసగుసలు మాత్రం వినిపిస్తున్నాయ. పార్టీలో ప్రత్యర్థులుగా ఉంటూ చేస్తున్న దుష్ప్రచారానికి కూడా షర్మిల చెక్ పెట్టేస్తున్నారు. అందుకే విజయవాడకు షిఫ్ట్ అవుతున్నారు. ఇప్పటి వరకు అన్న జగన్‌పై మాత్రమే పోరాడుతూ వచ్చారు షర్మిల. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై కూడా ఫోకస్ చేయాలని భావిస్తున్నారట. ఎన్నికల హామీలు అమలు విషయంలో ప్రశ్నిస్తున్నారు. స్వరాన్ని పెంచుతున్నారు. రెండు ప్రభుత్వాల వల్ల ప్రజలకు మేలు జరిగింది లేదని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అంటకాగినా ప్రయోజనం శూన్యమనేలా విమర్శలు చేస్తున్నారు. దీన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు పోరాట పంథా ఎంచుకోనున్నారు

## 27 రూపాయిలు ఎక్కువకు అమ్మినందుకు

**27 లక్షల 27 వేల రూపాయలు జరిమానా**

రాజమండ్రి, మార్చి 8,ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరిస్తుంటారు అధికారులు. ఈ క్రమంలో అధిక ధరలకు వాటర్ బాటిల్స్ విక్రయించిన హోటల్ యాజమాన్యానికి ఏకంగా రూ.27 లక్షల జరిమానా విధించారు. నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు ఉత్పత్తులు విక్రయించడం నేరమేనని, వినియోగదారులు తమ హక్కులు తెలుసుకుని న్యాయం కోసం ప్రశ్నించాలని అధికారులు సూచించారు.కుసుమ కళ్యాణ్ అనే వ్యక్తి హైదరాబాద్ ట్యూలిప్స్ గ్రాండ్ హోటల్ లో ఇటీవల 3 వాటర్ బాటిల్స్ కొన్నారు. వాస్తవానికి ఒక్కో లీటర్ వాటర్ బాటిల్ ధర రూ.20 కాగా, మూడు వాటర్ బాటిల్స్ ధర రూ.60 అవుతుంది. కానీ హోటల్ సిబ్బంది కస్టమర్ నుంచి అధికంగా వసూలు చేశారు. ఎమ్మార్పీ కంటే 27 రూపాయలు అదనంగా వసూలు చేశారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు వాటర్ బాటిల్స్ విక్రయించడంపై కస్టమర కుసుమ కళ్యాణ్ కాకినాడలో వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. హోటల్ హైదరాబాదులో ఉన్న వినియోగదారుడు తన ప్రాంతం కాకినాడ కనుక, ఎక్కడైనా కేసులు వేయవచ్చు అని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ సభ్యురాలు సుశి తెలిపారు. ఒక్కో వాటర్ బాటిల్ నిర్ణీత రుసుము రూ.20 కాగా, కస్టమర్ నుంచి 29 రూపాయలు .. మొత్తం మూడు బాటిల్స్ కు రూ.87 తీసుకున్నారు హోటల్ సిబ్బంది. రూ.27 అదనగా తీసుకున్నారని.. ఇది అన్యాయమని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ లోని హోటల్ యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదని అధికారిణి సుశి తెలిపారు. దాంతో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న హోటల్ మేనేజ్ మెంట్‌కు రూ.27 లక్షల 27 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. 25 లక్షలు తెలంగాణ సీఎం సహాయ నిధికి, వినియోగదారుడికి 25000, హోటల్ యజమాన్యం కోర్టుకి 2000 చెల్లించాలని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ అధ్యక్షులు రఘుపతి, మెంబర్ సుశి ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగినా వినియోగదారుడు కాకినాడకు చెందిన వ్యక్తి కనుక ఇక్కడ ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ లో అయినా ఫిర్యాదు చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రశ్నించేతత్వం లేకపోతే నష్టం జరుగుతుంది. ఇలాంటి జడ్జిమెంట్ ద్వారా ఎమ్మార్పీ ధరలకు విక్రయాలు జరిగే అవకాశం ఉంటుంది. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఏది విక్రయించినా నేరమే అవుతుంది. అందుకే మేం నోటీసులు జారీ చేశాం. మీడియా ద్వారా విషయం చెబితే అందరికీ తమకు జరుగుతున్న అన్యాయం గురించి అవగాహనా వస్తుంది. వేగంగా మూడు నెలల్లో వినియోగదారుల సమస్య పరిష్కరించాలని కన్జ్యూమర్ ఫోరమ్ యాక్ట్ లో ఉంటుంది. మేం జడ్జిలం కాదు. కానీ మాకు ఉన్న అధికారంతో వినియోగదారుల సమస్యను పరిష్కరిస్తాం.' అని ఫోరమ్ అధికారిణి సుశి తెలిపారు.కుసుమ కళ్యాణ్ అనే సాఫ్ట్ వేర్ ఇంజినీర్ హైదరాబాద్ లో హోటల్ ట్యులిప్ గ్రాండ్ లో ఫ్రెండ్స్ తో కలిసి భోజనం చేశాడు. అధిక ధరలకు విక్రయంచడాన్ని ప్రశ్నిస్తే యాజమాన్యం పట్టించుకోలేదని కాకినాడ వినియోగదారుల ఫోరం కమిషన్ అధ్యక్షులు రఘుపతి తెలిపారు. గతంలో పలు రాష్ట్రాల్లోనూ ఇలాంటి కేసులు నమోదయ్యాయని, ఒక్క రూపాయి కంటే అధికంగా వసూలు చేసినా.. ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవన్నారు.

## గాల్లో ఎమ్మెల్సీలు...

గుంటూరు, మార్చి 8, ఏపీలోచాలామంది ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పనిలో పనిగా తమ పదవులకు సైతం రిజైన్ చేశారు. నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు అవి ఆమోదానికి నోచుకోలేదు. తమ వ్యక్తిగత ఇబ్బందులతో రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. శాసనమండలి చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కానీ ఇంతవరకు అవి ఆమోదానికి నోచుకోలేదు. అలాగని ఎమ్మెల్సీలు శాసనమండలికి హాజరు కావడం లేదు. అసలు ఎందుకు ఆమోదించడం లేదు అన్నది తెలియడం లేదు. వారు నిజంగా రాజీనామాను కోరుకోవడం లేదా? లేకుంటే ఇంకో కారణం ఉందా? న్యాయపరంగా పోరాటం చేయడం లేదు ఎందుకు? ఒత్తిడి చేయడం లేదు ఎందుకు? అన్నది ఇప్పుడు ప్రశ్న.ఆగస్టులో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాచేశారు పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి. అయినా సరే చైర్మన్ మోసేన్ రాజు రాజీనామాను ఆమోదించలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. చివరకు వ్యక్తిగతంగా చైర్మన్ ను కలిసి స్వచ్ఛందంగా రాజీనామా చేసామని.. తమపై ఎలాంటి ఒత్తిడి లేదని పేర్కొన్నారు. అయినా సరే ఆమోదించలేదు. ఆరు నెలలు పూర్తయిన ఇంతవరకు దానికి అతీగతీ లేదు. అసలు మండలి చైర్మన్ కు రాజీనామాలను ఆమోదించే ఉద్దేశం ఉందా

అనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే రాజీనామా చేసిన వారు సైతం ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదు. రాజీనామా ఆమోదించిన తరువాత కూటమి పార్టీల్లో చేరేందుకు ఎమ్మెల్సీలు సిద్ధంగా ఉన్నారు. దీంతో నెలల తరబడి ఈ అంశం పెండింగ్ లో ఉండిపోయింది.వాస్తవానికి ఎమ్మెల్సీల రాజీనామా తర్వాత వారు వచ్చిన పార్టీలో చేరాలన్నది వ్యూహం. అయితే మండలి చైర్మన్ గా ఉన్న మోసేన్ రాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత. శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటికి ఆ పార్టీకి 38 మంది ఎమ్మెల్సీలు ఉండేవారు. అయితే క్రమేపి వారి సంఖ్య తగ్గుతూ వస్తోంది. మరో రెండేళ్లు ఇలానే కొనసాగితే టిడిపికి బలం పెరుగుతుంది. అదే సమయంలో మండలి చైర్మన్ పదవీకాలం కూడా ముగుస్తుంది. అయితే ఇప్పుడు కానీ ఎమ్మెల్సీల బలం తగ్గితే తనకు ఇబ్బందులు వస్తాయని చైర్మన్ మోసేన్ రాజు కు తెలుసు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించడం లేదని తెలుస్తోంది.అయితే ఈ ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక వ్యూహం ప్రకారం వెళ్తోంది. జగన్మోహన్ రెడ్డి తనను చైర్మన్ రాజు కృతజ్ఞతా భావంతో ఉన్నారు. మరోవైపు మండలి లో అర్థవంతమైన చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన వాయిస్ను గట్టిగానే వినిపిస్తోంది. చైర్మన్ స్థానంలో ఉన్న వ్యక్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీలకు అవకాశం ఇస్తున్నారు. మాట్లాడడానికి మైక్ ఇస్తుండడంతో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయి. చాలామంది వైసిపి ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేలా మాట్లాడుతున్నారు. మొత్తానికి అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదానికి నోచుకోకపోవడం విశేషం.

# నిద్రలేవగానే ఈ పనులు చేస్తే రోగాలకు వెల్కమ్ చెప్పినట్టే!



చాలామంది నిద్రలేచిన వెంటనే రకరకాల పనులు చేస్తూ ఉంటారు. కొంతమంది నిద్రలేచిన వెంటనే బ్రష్ కూడా చేయకుండా కాఫీ, టీ తాగుతూ ఉంటారు. అయితే ఇది ఏ మాత్రం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిద్ర లేచిన వెంటనే మరి కొందరు మొబైల్ ఫోను చెక్ చేసుకుంటారు. వాట్సాప్ లో మునిగిపోతారు. చాటింగ్ చేస్తూ ఉంటారు. ఇక మరి కొంతమంది ఫోన్ లోనే వార్త లోకంలో కొట్టుకుపోతారు. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఫోన్ చూస్తే డేంజర్ అయితే ఇలా ఉదయం నిద్ర లేచిన వెంటనే మొబైల్ ఫోన్ చెక్ చేసుకోవడం, ఫోన్లో మాట్లాడడం, ఫోన్లో తలపెట్టేసి చూస్తూ ఉండడం కూడా ఆరోగ్యానికి హాని చేస్తుందని ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు వైద్యులు. ఉదయం నిద్ర లేవగానే ఫోన్ చూడడం మన మెదడును ఫ్రీజ్ చేస్తుందని, మన మెదడు పైన తీవ్రమైన ఒత్తిడిని పెడుతుందని, అలాగే మన కళ్ళ పైన కూడా ఒత్తిడిని పెంచుతుందని చెబుతున్నారు. "రోజూ చపాతీ తింటే వచ్చే ఆరోగ్య సమస్యలు ఇవే.. జాగ్రత్త మరి..!!" శారీరక వ్యాయామం చెయ్యకుండా ఉండొద్దు ఇక కొంతమంది ఉదయం నిద్ర లేచిన వెంటనే నేరుగా బాత్రూం కి వెళ్తారు. అక్కడ కూడా మొబైల్ ఫోన్ పట్టుకుని కూర్చునే వాళ్ళు చాలామంది ఉన్నారు. ఇది కూడా ఆరోగ్యానికి మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. మరికొందరు ఉదయం నిద్ర లేచిన తర్వాత కాసేపైనా శారీరక వ్యాయామం చేయకుండా బద్దకించి కూర్చుంటారు. ఇంట్లో పనుల విషయంలోనూ శ్రద్ధ పెట్టకుండా ఆఫీసుకు వెళ్లే టైం వరకు హడావిడిగా పరిగెత్తుతారు ఈ పనులు చెయ్యకండి ఈ క్రమంలో టిఫిన్ కూడా సరిగ్గా చేయకుండా వెళ్తారు. ఇలా ఉదయం పూట ఎవరు చేసినా ఆరోగ్యానికి ప్రమాదమే. నిద్రలేచిన వెంటనే కొందరు చాలా కఠినమైన వ్యాయమాలు చేస్తారు. ఇలా నిద్రలేచిన వెంటనే కఠినమైన వ్యాయామాలు చేయడం ఆరోగ్యానికి మంచిది కాదు. దీనివల్ల కండరాల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఎప్పుడైనా సరే వ్యాయామం చేసేవారు కాసేపు వార్మప్ చేసి ఆపై వ్యాయామలు చేయడం మంచిది. ఉదయం నిద్ర లేచిన తర్వాత కాసేపు యోగా, ధ్యానం వంటివి చేస్తే కూడా మంచి ప్రయోజనాలు ఉంటాయి.

# తల్లిపాలను గోల్డెన్ లిక్విడ్ అని ఎందుకంటారో తెలుసా? పిల్లలకు ఇవి చాలా కీలకం.

చాలా మందికి తల్లిపాల విలువ తెలియదు. కొందరికి సాధారణంగా అవసరమైన స్థాయిలో ఇవి ఉత్పత్తి కాకపోవటంతో ఇబ్బంది పడుతుంటే మరికొందరు వీటి విలువ తెలియక పిల్లలకు డబ్బా పాలు అలవాటు చేస్తుంటారు. అయితే కొందరు తల్లులు మాత్రం తమ పిల్లలకు ఇవ్వగా అధికంగా ఉండే పాలను అవసరమైన పిల్లల వినియోగం కోసం డొనేట్ చేస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. అప్పుడే పుట్టిన శిశువుకు తల్లిపాలు ఇవ్వడం ప్రతి తల్లికి ఒక ప్రత్యేక అనుభవం. పుట్టిన తొలిరోజుల్లో శిశువు ఆరోగ్యం, ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషణకు ఇది చాలా ముఖ్యమైన ఆహారం. పైగా తల్లిపాలలో "లిక్విడ్ గోల్డ్" అని పిలువబడే కొలొస్ట్రమ్ ఉంటుంది. దీని ప్రయోజనాల గురించి ప్రతి తల్లి తప్పకుండా తెలుసుకోవటం చాలా అవసరం. ప్రసవం తర్వాత తల్లి పాలలో ఉండే కొలొస్ట్రమ్‌లో పోషకాలు, యాంటీబాడీలను ఉత్పత్తి చేసే తెల్ల రక్త కణాలు పుష్కలంగా ఉంటాయి. శిశువు రోగనిరోధక వ్యవస్థను నిర్మించడంలో, పుట్టిన రోజుల వ్యవధిలో శిశుకుకు



అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు చెబుతున్నారు. "చియా విత్తనాలను పాలతో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనా?" కొలొస్ట్రమ్ శిశువు రోగనిరోధక శక్తికి చాలా అవసరమని వైద్యులు నొక్కి చెబుతున్నారు. కొలస్ట్రమ్ యాంటీబాడీస్‌తో లోడ్ చేయబడినందున గొంతు, ఊపిరితిత్తులు, ప్రేగులలోని శ్లేష్మ పొరలను వ్యాధికారక కారకాల నుంచి రక్షించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పైగా హానికరమైన వైరస్, బ్యాక్టీరియాల పెరుగుదలను అరికట్టడంలో కీలకపాత్ర పోషిస్తుంది. కొలస్ట్రమ్ పేగులను ఆరోగ్యంగా ఉంచటంలో దోహదపడుతుంది. దృఢమైన జీర్ణవ్యవస్థను అభివృద్ధి చేయడానికి ఈ అవరోధం చాలా ముఖ్యమైనదిగా వైద్యులు చెబుతున్నారు. తల్లి పాలలో ఉండే కొలొస్ట్రమ్ నవజాత శిశువుకు సరైన పోషకాహారాన్ని అందిస్తుంది. ఇందులో శిశువు ఆరోగ్యానికి అవసరమైన ప్రొటీన్లు, విటమిన్ ం, విటమిన్ ఇ, విటమిన్ ఐ, జింక్, సోడియం వంటి ఖనిజాలు అధిక స్థాయిలో ఉంటాయి. చిన్నపిల్లలో లో బ్లడ్ షుగర్ నివారించటంలోనూ కొలొస్ట్రమ్ కీలక పాత్ర పోషిస్తుంది. పైగా ఇందులోని కార్బోహైడ్రేట్లు స్థిరమైన శక్తిని అందిస్తూ శిశువును చురుకుగా, అప్రమత్తంగా ఉండేలా చూస్తుంది. ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టే డాక్టర్లు నవజాత శిశువులకు తల్లిపాలు అందించాలని, అవి చాలా బలమైన, ఆరోగ్యవంతమైన ఆహారంగా చెబుతుంటారు.

# వెల్లుల్లి చేసే ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే రోజూ తింటారు!

వెల్లుల్లి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా చలికాలంలో వెల్లుల్లి తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. చలికాలంలో మనకు త్వరగా అనారోగ్య సమస్యలు వస్తాయి. రకరకాల ఇన్ఫెక్షన్లు మనలను ఇబ్బంది పెడతాయి. అయితే చలికాలంలో వచ్చే అనేక అనారోగ్య సమస్యలకు వెల్లుల్లి మంచి పరిష్కారాన్ని చూపిస్తుంది. వెల్లుల్లి మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. వెల్లుల్లితో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలోని అలిసిన్ అనే యాంటీ బ్యాక్టీరియల్ కాంపోనెంట్ మన శరీరంలో రోగనిరోధక శక్తిని బాగా పెంచుతుంది. వెల్లుల్లి తింటే మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. వెల్లుల్లిలో అలిసిన్ ఉండడం వల్ల ఇది మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.



ప్రతీరోజూ రెండు వెల్లుల్లి రెబ్బలను ఉదయాన్నే తినేవారు గుండె పోటుకు గురి కారు. "పొద్దుతిరుగుడు నూనెను వంటల్లో వాడుతున్నారా? ఇది ఆరోగ్యానికి మంచిదేనా?" వెల్లుల్లితో బీపీ, కొలెస్ట్రాల్ లకు చెక్ వెల్లుల్లిలో కర్కుమిన్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి అనేక దీర్ఘకాలిక వ్యాధుల నుండి కాపాడుతుంది. వెల్లుల్లి మన బీపీని కూడా కంట్రోల్ చేసి కొలెస్ట్రాల్ స్థాయిలను నార్మల్ గా ఉండేలా చేస్తుంది. వెల్లుల్లితో ఇన్ఫ్లమేషన్ బాగా తగ్గుతుంది. ఇది మన కీళ్లనొప్పుల నివారణకు ఎంతో బాగా ఉపయోగపడుతుంది. వెల్లుల్లిలో ఉండే గుణాలు మన శరీరంలో ఫ్రీ రాడికల్స్ తో పోరాడతాయి. వెల్లుల్లితో ట్రైగ్లిజరైడ్స్ కు చెక్ వెల్లుల్లి ఊపిరితిత్తులకు మంచి చేస్తుంది. ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ ఉన్నవారికి వెల్లుల్లి ఎంతో బాగా పనిచేస్తుంది. వెల్లుల్లిలో విటమిన్ సి, విటమిన్ ఎ6, మాంగనీస్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇవి మన శరీర ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయి. వెల్లుల్లి మన రక్తంలోని ట్రై గ్లిజరైడ్స్ ను తగ్గిస్తాయి. వెల్లుల్లిని మూడు రోజులపాటు తేనెలో నానబెట్టి ప్రతిరోజు ఉదయం 3 వెల్లుల్లి రెబ్బలను తింటే ట్రైగ్లిజరైడ్స్ బాగా తగ్గుతాయని చెబుతారు. వెల్లుల్లి మితంగా రోజూ తీసుకుంటేనే ఫలితం ఇక మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూర్చే వెల్లుల్లి ప్రతిరోజు తీసుకోవడం మంచిది. అయితే వెల్లుల్లి అధిక మొత్తంలో తీసుకుంటే మాత్రం జీర్ణక్రియ సమస్యలు, అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వెల్లుల్లిని పరిమితంగా ప్రతిరోజు ఒక క్రమ పద్ధతిలో తీసుకోవడం మంచిది.

# సారీ అనే పదానికి అసలు అర్థం ఏమిటో తెలుసా..?

సాధారణంగా, "సారీ" అనే పదాన్ని మనం ఏదైనా తప్పు చేసినప్పుడు, మరొకరికి బాధ కలిగించినప్పుడు లేదా అసౌకర్యం కలిగించినప్పుడు క్షమాపణ కోరడానికి వాడతాము. ఇది ఒక మాజిక్ వర్డ్ లాంటిది. కేవలం ఈ పదాన్ని ఉచ్చరించడం వల్ల చాలా సమస్యలు తీరిపోతాయి. సారీ అనే పదం ఎక్కడి నుండి వచ్చిందనే దానిపై ఖచ్చితమైన సమాచారం లేదు. కానీ, ఇది ఇంగ్లీషు పదమైన' నుండి తెలుగులోకి వచ్చిందని భావిస్తారు.ఒక మనిషి రోజుకి యావరేజ్?గా 8 నుంచి 20 సార్లు సారీ చెప్తారంట. అయితే, ఇన్ని సార్లు పారీ చెప్పడం వల్ల కాన్ఫిడెన్స్ తగ్గుతుందనీ, ఎదుటి వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం ఏర్పడుతుందని తేలింది.'సారీ' అనే పదాన్ని ఎక్కువగా మహిళలే వాడుతున్నారని ఓ సర్వేలో తేలింది. సారీ చెప్పడం ఎందుకు ముఖ్యం? సారీ చెప్పడం వల్ల మన మధ్య ఉన్న సంబంధాలు మరింత బలపడతాయి.మన తప్పును గుర్తించి, దానికి బాధ్యత వహిస్తున్నామని చూపిస్తుంది.మన మనసుకు శాంతిని కలిగిస్తుంది. "చౌకీదార్ చోర్ హై కామెంట్స్..! సుప్రీంకోర్టుకు రాహుల్ గాంధీ సారీ" ప్రతి దానికీ సారీ చెప్పడం మంచిదేనా? ప్రతి చిన్న విషయానికి సారీ చెప్పడం అలవాటు చేసుకోవడం మంచిది కాదు. ఎందుకంటే, అది మన ఆత్మస్థైర్యాన్ని కోల్పోయేలా చేస్తుంది. సారీ చెప్పేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు: నిజాయితీగా ఉండండి: మీరు నిజంగా బాధపడుతున్నట్లుగా ఉండండి. మీరు ఏమి తప్పు చేశారో వివరించండి.మరలా చేయకూడదని మాట ఇవ్వండి.క్షమించాలని కోరండి. ముగింపు: సారీ చెప్పడం అనేది ఒక కళ. దీన్ని సమర్థవంతంగా ఉపయోగించడం నేర్చుకుంటే, మన జీవితంలో చాలా సమస్యలను తీర్చవచ్చు.




# పొద్దుతిరుగుడు నూనెను వంటల్లో వాడుతున్నారా? ఇది ఆరోగ్యానికి మంచిదేనా?

పొద్దుతిరుగుడు నూనె వంటకాల్లో ప్రధానంగా ఉపయోగించబడుతున్న నూనెల్లో ఒకటి. ఇది రుచికి మంచిదే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. కానీ దానిని ఉపయోగించే విధానం, పరిమాణం ఆరోగ్యంపై కీలక ప్రభావం చూపుతుంది. అన్ని నూనెల మాదిరిగానే, పొద్దుతిరుగుడు నూనెను కూడా మితంగానే తీసుకోవాలి. పొద్దుతిరుగుడు నూనె యొక్క ప్రయోజనాలు: పొద్దుతిరుగుడు నూనెలో విటమిన్ ఇ, ఐ ఎక్కువగా ఉంటాయి. విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పని చేస్తూ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ నూనెను ఆహారంలో చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో పాలీఅన్ సెచ్యురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు, మోనోఅన్ సెచ్యురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి, ఇవి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పొద్దుతిరుగుడు నూనెలో ఉండే విటమిన్ ఇ , యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కణాలను నష్టం నుండి రక్షిస్తాయి. చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసి, మృదువుగా చేస్తుంది. అంతే కాకుండా పొద్దుతిరుగుడు నూనె జుట్టును బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నిరోధిస్తుంది. పొద్దుతిరుగుడు నూనె తేలికగా జీర్ణమయ్యే నూనెలలో ఒకటి. ఇది కడుపులో అలసట లేకుండా నెమ్మదిగా జీర్ణమవుతుంది. "కాలి మీద కాలు వేసుకొని కూర్చుంటున్నారా? " పొద్దుతిరుగుడు నూనె వల్ల కలిగే దుష్ప్రభావాలు అధిక ఉష్ణోగ్రత వద్ద పొద్దుతిరుగుడు నూనెను వేడి చేయడం వల్ల ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు విడుదలవుతాయి. ఇవి గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ నూనెలో ఓమెగా-6 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఓమెగా-6 అధికంగా తీసుకోవడం శరీరంలో వాపులను పెంచే అవకాశం కల్పిస్తుంది. పొద్దుతిరుగుడు నూనె మితంగా ఉపయోగించాలి. ఎక్కువగా ఉపయోగించడం వల్ల కాలరీలు అధికమవుతాయి. ఇది బరువు పెరగడానికి దారి తీస్తుంది. పొద్దుతిరుగుడు నూనె ఎంపిక. రెండు రకాల పొద్దుతిరుగుడు నూనెలు ఉన్నాయి – హై ఒలేయిక్ మరియు హై లినోలిక్. హై ఒలేయిక్ నూనెలో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. హై లినోలిక్ నూనెలో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. కూల్-ప్రెస్డ్, అన్‌రిఫైన్డ్ పొద్దుతిరుగుడు నూనెను ఎంచుకోవడం మంచిది. ఎందుకంటే ఇందులో పోషక విలువలు అధికంగా ఉంటాయి. పొద్దుతిరుగుడు నూనె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కానీ, ఏదైనా ఆహారం మాదిరిగానే, పొద్దుతిరుగుడు నూనెను కూడా మితంగా తీసుకోవాలి. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు నూనెను చేర్చే ముందు మీ వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.



# దొంగచూపులు ఎక్కువగా చూస్తున్నారా?

మనక నచ్చిన అమ్మాయికానీ, అబ్బాయికానీ కనపడితే వారికి తెలియకుండా దొంగచూపులు చూస్తుంటాం. వీటినే పక్కచూపులు అనికూడా అంటాం. ఎదుటివారు ఆకర్షణీయంగా ఉండటంవల్ల ఆకర్షణకు లోనై అలా చూస్తాం. అయితే అటువంటి సందర్భాలేమీ లేకపోయినప్పటికీ పదే పదే దొంగచూపులు చూస్తుంటారు చాలామంది. అలా చూడటం అనేది వారి మానసిక స్థితిపై ఆధారపడివుంటుంది. వాటివల్ల ఎన్నో నష్టాలున్నాయి. వాటి వివరాలు తెలుసుకుందాం. ఎక్కువగా దొంగచూపులు చూడటం వల్ల ఏమవుతుందంటే? ఎక్కువగా దొంగచూపులు చూడటం వల్ల ఇతరులతో సున్నితమైన సంబంధాలు దెబ్బతింటాయి. ఇలా చూడటం మరొకరిని అసౌకర్యంగా, అవమానంగా భావించేలా చేస్తుంది. ఎక్కువగా దొంగచూపులు చూసే వ్యక్తులు తమను తాము సరిగా అంచనా వేసుకోలేకపోవడం, ఇతరులతో కలిసి మెలగడానికి భయపడటం వంటి సమస్యలు ఎదుర్కొంటారు. ఆత్మవిశ్వాసం దెబ్బతింటుంది. కొన్ని సందర్భాల్లో, ఎక్కువగా దొంగచూపులు చూడటం మానసిక రుగ్మతల లక్షణంగా కూడా పరిగణిస్తారు. కొన్ని సమాజాల్లో దొంగచూపులు చూడటం అసభ్యకరమైన పనిగా భావిస్తారు. ఇది ఆ వ్యక్తిని సమాజం నుంచి బహిష్కరణకు గురి చేయవచ్చు. "చలికాలంలో కాళ్ల పగుళ్లు తగ్గాలంటే ఇలా చేయండి" దొంగచూపులు ఎందుకు చూస్తారు? ఎవరైనా ఆకర్షణీయంగా ఉన్నప్పుడు వారిని చూడాలనే కోరిక మనందరిలో ఉంటుంది. కొందరు భయంతో దొంగచూపులు చూస్తారు. ఉదాహరణకు, ఒక అధికారిని లేదా ఉపాధ్యాయుడిని చూసినప్పుడు. కొందరు సంతోషంగా ఉన్నప్పుడు చుట్టూ ఉన్న వారిని గమనిస్తూ ఉంటారు. కొన్ని మానసిక సమస్యలు ఉన్నవారు ఎక్కువగా దొంగచూపులు చూస్తారు. ఎలా అధిగమించాలి? ఎందుకు దొంగచూపులు చూస్తున్నారో కారణాన్ని గుర్తించడం చాలా ముఖ్యం. మీలోని మంచి, సానుకూల లక్షణాలపై దృష్టి పెట్టండి. తరుచుగా ఇతరులతో మాట్లాడండి. మీ సమస్యను మీ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో పంచుకోండి. అవసరమైతే మనస్తత్వవేత్తను సంప్రదించండి. పదే పదే దొంగచూపులు చూడటంవల్ల ఎవరినైనా అసౌకర్యంగా భావించేలా చేయవద్దు. మీ సొంత అభిప్రాయాలను గౌరవించడంతోపాటు ఇతరులను గౌరవించండి. దొంగచూపులు చూడటంవల్ల ఆందోళన, ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది.





# సినిమా



## రెండేళ్లు మహేష్ కి వనవాసం తప్పదు!



ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ కూడా బుధవారం ఒడిశాకు చేరుకున్నారు. అనంతరం దేవ్ మాలి పర్వతంపై బస చేసే ప్రాంతానికి వెళ్లారు. ఆయనతో పాటు వెంట మలయాళం హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఉన్నారు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ నటిస్తున్నాడా? లేదా? అని ఇంత వరకూ సందేహాలుండేవి. తాజాగా ఒడిశాలో ఆయన కూడా కనిపించడంతో పృథ్వీ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది. ఈనెల 28 వరకూ తోలోమాలి, దేవ్ మాలి, మాచ్ ఖండ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన లొకేషన్లలో షూటింగ్ జరుతుంది. తోలోమాలి ప్రాంతంపై ఇప్పటికే చిత్రీకరణ కోసం ప్రత్యేకమైన సెట్లు కూడా వేసారు. మరికొన్ని రోజుల్లో మిగతా నటీనటులు కూడా స్పాట్ కి చేరుకోనున్నారు. మహేష్ ఇలా అడవుల బాట పట్టడం అన్నది చాలా సంవత్సరాలకు జరుగుతోంది. గతలో సైనికుడు సినిమాలో ఓ యాక్షన్ సన్నివేశం కోసం కొన్ని వారాల పాటు ఓ ఏజెన్సీ కొండ, గుట్టల లోయ ప్రాంతంలో షూటింగ్ చేసారు. మహేష్ అడవులకు వెళ్లడం అదే తొలిసారి. ఆ తర్వాత ఏ సినిమా షూటింగ్ కి అడవుల్లోకి వెళ్లలేదు. మళ్లీ రాజమౌళి కారణంగా అడవుల బాట పట్టాల్సి వచ్చింది. ఈ సారి సినిమా మొదలు నుంచి ముగింపు వరకూ మహేష్ కి వనవాసం తప్పదు. ఎందుకంటే ఈ సినిమా కథ అలాంటింది. ఇదొక అడ్వెంచర్ థ్రిల్లర్ చిత్రం. ఆఫ్రికా అడవుల నేపథ్యంతో కూడిన కథ ఇది. దీనిలో భాగంగా ఆఫ్రికాలోనూ చాలా భాగం షూటింగ్ చేస్తారు. ఇప్పటికే కెన్యా లో కొన్ని లొకేషన్లు ఫైనల్ అయిన సంగతి తెలిసిందే. ఒడిశా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాకి వెళ్లే అవకాశం ఉంది. అలాగే రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ చేసినా? అందులోనూ అంతా అడవే. అక్కడ ఉన్నఅడవినే కాకుండా...అడవి నేపథ్యంలో భారీ సెట్లు కూడా సినిమా కోసం నిర్మిస్తున్నారు. ఆ రకంగా సినిమా పూర్తయ్యే వరకూ మహేష్ కి వనవాసం తప్పదు.

## వార్ 2 కన్ఫ్యూజన్.. మ్యాటరేంటీ?



యశ్ రాజ్ ఫిలింస్ ప్రొడక్షన్‌లో రూపొందుతున్న వార్ 2 సినిమాపై ఊహాగానాలు రోజురోజుకు మరింత పెరుగుతున్నాయి. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్, యాష్ రాజ్ స్పై యూనివర్స్‌లో అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్. కానీ సినిమా స్టార్ట్ అయ్యి నెలలు గడుస్తున్నా కూడా ఇంకా సరైన అప్‌డేట్స్ లేకపోవడంతో సినిమా తాలూకు అంచనాలు కాస్త కన్ఫ్యూజింగ్‌గా మారాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ ప్రాజెక్ట్‌లో కొన్ని కీలక మార్పులు చోటు చేసుకున్నట్లు ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. బ్రహ్మాస్త్ర డైరెక్టర్ అయాన్ ముఖర్జీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే అంత సవ్యంగా సాగుతోంది అనుకున్న సమయానికి ప్రొడ్యూసర్ ఆదిత్య చోప్రా కొన్ని కీలక సన్నివేశాల పట్ల అసంతృప్తిగా ఉన్నారని టాక్ వినిపిస్తోంది. ఫలితంగా, సినిమా టేకింగ్‌లో కొన్ని మార్పులు చేయాల్సి రావడంతో, ముఖ్యమైన సన్నివేశాలను మళ్లీ షూట్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ ఇప్పటికే హృతిక్‌తో కలిసి ఓ సాంగ్ షూట్ చేస్తున్నారు. కానీ తాజాగా, కొన్ని రీషూట్స్ కారణంగా ఆయన డేట్స్‌ను మరింత పొడిగించాల్సి ఉంటుందని టాక్ వినిపిస్తోంది. అయితే, దీనికి పూర్తి భిన్నంగా మరొక సమాచారం వెలుగు చూస్తోంది. నిజానికి ఆదిత్య చోప్రా అయాన్ ముఖర్జీ పనితీరుపై పూర్తిగా సంతృప్తిగా ఉన్నారని, ఈయన దర్శకత్వంలో పఠాన్ 2 ప్లాన్ చేస్తున్నారని బాలీవుడ్ వర్గాల్లో ఊహాగానాలు ఉన్నాయి. అంటే, వార్ ప్రస్తుతం ఓ స్ట్రాంగ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతుండటమే కాకుండా, హాలీవుడ్ స్థాయిలో విజువల్స్‌తో రావొచ్చన్న అంచనాలు ఉన్నాయి. కానీ రెండు వేరే వేరే కథనాలు రావడంతో అసలు సినిమా మేకింగ్ ఎలా సాగుతోందనేది పెద్ద ప్రశ్నగా మారింది. ఎన్టీఆర్ మాత్రం ఈ సినిమాపై పూర్తి ఫోకస్ పెట్టి ఉన్నాడు. 'దేవర' పార్ట్ 1 షూటింగ్ కంప్లీట్ చేసిన తర్వాత పూర్తి స్థాయిలో వార్ 2 టీంకు డేట్స్ ఇచ్చారు. అయితే, అనుకున్న షెడ్యూల్ కంటే ఈ ప్రాజెక్ట్ మరింత సుదీర్ఘంగా మారుతుండటంతో, ఎన్టీఆర్ తర్వాతి ప్రాజెక్టులు దెబ్బతినే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కొరటాల శివ 'దేవర 2'కు సంబంధించి ఎన్టీఆర్ డేట్స్ ఆలస్యం కావొచ్చన్న టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. అయితే చింఛీ 2 ఆలస్యమైతే సినిమా బడ్జెట్ పెరిగే అవకాశముంది. ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూట్‌కి ఇది కీలకమైన సినిమా కాబట్టి, సక్సెస్ అయితే పాన్ ఇండియా మార్కెట్‌లో ఎన్టీఆర్ క్రేజ్ మరో స్థాయికి వెళ్లడం ఖాయం. కానీ సినిమా వాయిదా పడితే పబ్లిసిటీ దెబ్బతినే ప్రమాదముంది. ఇప్పటికే బాలీవుడ్ సినిమాలు అనుకున్న టైమ్‌కి రావడం కష్టంగా మారుతోంది. చింఛీ 2 ఆగస్ట్ 14న విడుదల అవుతుందా? లేదా వాయిదా పడుతుందా? అనేది ప్రేక్షకులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## ప్రియాంక చోప్రా 4 లగ్జరీ అపార్ట్‌మెంట్‌ల అమ్మకం

గ్లోబల్ ఐకన్ ప్రియాంక చోప్రా జోనాస్ భర్త నిక్ జోనాస్ తో కలిసి అమెరికాలో నివశిస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ సినిమాల్లో నటిస్తూనే, ప్రస్తుతం భారతీయ సినిమాల్లో నటించేందుకు ముంబైలో అడుగుపెట్టింది. ఇటీవల హైదరాబాద్ లో తన తాజా సినిమా చిత్రీకరణ కోసం బస చేసింది. మహేష్ - రాజమౌళి కాంబినేషన్ లోని ఎస్.ఎస్.ఎం.బి 29 చిత్రంలో పీసీ నటిస్తోంది. ఈ సినిమా షూటింగుల కోసం జక్కన్న టీమ్ తో బిజీగా ఉంది పీసీ.ఇంతలోనే ప్రియాంక చోప్రా తన ముంబై ఆస్తుల అమ్మకం గురించిన సమాచారం అందింది. ముంబైలోని అంధేరి వెస్ట్‌లోని నాలుగు హై ఎండ్ అపార్ట్‌మెంట్‌లను మొత్తం రూ.16.17 కోట్లకు సేల్ చేసిందని ప్రఖ్యాత 'ఇండెక్స్‌ట్యాప్' వివరాలు వెల్లడిస్తున్నాయి. లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉన్న భారీ భవంతిలో 18వ అంతస్తులో రెండు ఫ్లాట్లు, 19వ అంతస్తులో ఒక ఫ్లాట్ ని కలిపి విక్రయించారని తెలుస్తోంది. 18వ అంతస్తులోని 1,075 చదరపు అడుగుల అపార్ట్‌మెంట్‌ను రూ.3.45 కోట్లకు అమ్మేశారు. ఒక పార్కింగ్ స్థలం సహా ఈ అపార్ట్ మెంట్ కోసం రూ.17.26 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించారు. అదే అంతస్తులో మరో 885 చదరపు అడుగుల యూనిట్ రూ.2.85 కోట్లు పలికగా, రూ.14.25 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించారు. మూడో అపార్ట్ మెంట్ ధర సుమారు 9కోట్లు ఉంటుందని సమాచారం. ఓవరాల్ గా మూడు అపార్ట్ మెంట్లు కలిపి 16.17 కోట్లు పలికాయి.



## ఆల్ ది బెస్ట్ చెప్పి ఆ హీరో సైడైపోయాడా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో అట్లీ ప్రాజెక్ట్ దాదాపు లాక్ అయినట్లే. ముందుగా ఈ సినిమానే పట్టాలెక్కుతుందని సమాచారం. రెగ్యులర్ షూటింగ్ సమ్మర్ తర్వాత మొదలవుతుందా? వేసవి తో సంబంధం లేకుండా సెట్స్ కి వెళ్తారా? అన్నది చూడాలి. అయితే బన్నీతో అట్లీ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయిందని అప్పట్లో వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇదే స్టోరీని అట్లీ బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ తో తీస్తున్నాడనే ప్రచారం జరిగింది. ఇందులో సూపర్ స్టార్ రజనీకాంత్ కోసం ప్రయత్నిస్తున్నారని..కానీ ఆయన డేట్లు కుదడం లేదని, ఈ క్రమంలో సల్మాన్ పై భారీ బడ్జెట్ పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదని అందుకే ఆ ప్రాజెక్ట్ ఆగిపోయిందని బాలీవుడ్ మీడియాలో కథనాలు వైరల్ అయ్యాయి. అయితే రెండు రోజుల క్రితమే అట్లీ ముంబైలో ని సల్మాన్ ఖాన్ ని నేరుగా కలిసి క్షమాపణలు తెలియజేసాడుట. వచ్చే ఏడాది ఇద్దరం కలిసి సినిమా చేద్దామని అట్లీ చెప్పాడుట. దీంతో సల్మాన్ ఖాన్ ఆ విషయాన్ని అంతే పాజిటివ్ గా తీసుకుని అట్లీతో సరదాగా మాట్లాడారుట. బన్నీసినిమాకు ఆల్ ది బెస్ట్ కూడా చెప్పినట్లు సమాచారం. దీంతో బన్నీ-అట్లీ సినిమా కన్ఫమ్ అయింది అనడానికి ఇదో రకమైన ఆధారం. బన్నీ తదుపరి సినిమా విషయంలో క్లారిటీ ఈ నెలాఖరుకల్లా వచ్చేస్తుందని బన్నీ వాస్ చెప్పిన సంగతి తెలిసిందే. ఈ సినిమా కోసమే బన్నీ స్పెషల్ ట్రైనింగ్ కూడా ముగించుకుని వచ్చాడని ఇప్పటికే మీడియాలో వార్త లొస్తున్నాయి. అయితే బన్నీ- సల్మాన్ తో తీయాలనుకున్నది ఒకే సబ్జెక్టా? అది వేరు? ఇది వేరా? అన్నది కూడా తెలియాలి. ఈ కాంబినేషన్ లో సినిమా అనే ప్రచారంతోనే అంచనాలు ఒక్కసారిగా పీక్స్ కి చేరిన సంగతి తెలిసిందే. ఇద్దరు పాన్ ఇండియాలో సంచలనాలు నమోదు చేసిన వాళ్లే.





# మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు

**పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు**

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



నంద్యాల(విజయ సారథి):మహిళల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పునరుద్ఘాటించారు. శనివారం నంద్యాల పట్టణంలోని కేఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వేడుకల్లో నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, అన్ని సంఘాల మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహిళలు అభ్యున్నతి చెందాలని, స్వయం శక్తితో ఎదగాలని, సాధికారత దిశగా అడుగులు వేయాలని, సమాజాన్ని ముందుండి నడిపించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నారన్నారు. 20వ శతాబ్ద ప్రథమార్ధంలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు, వేతనాలు, ఓటు తదితర అంశాలపై ప్రపంచ పోరాటాల నేపథ్యంలోనే భాగంగా ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మహిళలు సాధించిన విజయాలపై ఉత్సవాలు చేసుకోవడమే కాకుండ ప్రతి ఆడబిడ్డకి మంచి చదువు, గౌరవము, సమ అవకాశం, భద్రత, గౌరవప్రదమైన జీవితం ఐదు అంశాలపై చర్చించుకోవడానికి ఈ వేదిక ఉపయోగపడాలన్నారు. మహిళ అంటే ఓర్పు, సహనం, శక్తి, నిబద్ధత, సామర్థ్యం, అంకితభావం, ఆత్మాభిమానం, ప్రేమ, బాధ్యత ఇవన్నీ కలగలిపిన అందమైన వ్యక్తిత్వం గల మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కలెక్టర్ ఉత్తేజ పరిచారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి అన్ని రంగాల్లో మహిళా సాధికారతకు పట్టంకడు తోందన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త వచ్చి దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు లింకేజీ కింద 6880 మహిళా సంఘాల సభ్యులకు 74.93 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ సర్వీస్ ద్వారా 2455 మంది మహిళలు స్వయం ఆధారిత ఉపాధి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ కింద 37 మంది మహిళలకు గ్రౌండింగ్ యూనిట్లు, పీఎంఎజెఎవై క్రింద 69 మహిళలకు ఉత్పత్తి యూనిట్లను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెప్మా ద్వారా 6100 మహిళలకు బ్యాంక్ లింకేజీ రుణాలు, ట్రయాంగిల్ సర్వీస్ ప్రొవైడర్స్ ద్వారా 389 మంది మహిళలకు సర్వీసులు, 510 మంది మహిళలకు జీవనోపాధి యూనిట్లు మంజూరు చేశామన్నారు. అలాగే నేషనల్ అప్రెంటిషిప్ ట్రైనింగ్ స్కీం ద్వారా 2069 మంది మహిళలు లబ్ధి పొందారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద 68 మంది మహిళలు, పీఎంఈజిపి పథకం కింద 5 మంది మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. మైనారిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా 315 కుట్టుమిషన్లను, చదువుకొని ఖాళీగా ఉన్న మహిళలకు స్వయం ఉపాధి కోసం 929 మందికి ఉపాధి పనులు కల్పించామని కలెక్టర్ వివరించారు.నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం గమనం సృష్టే లేదన్నారు. అలాంటి గొప్ప











మానవత్వం ఉన్న స్త్రీ మూర్తిని స్మరించుకుంటూ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవాలన్నారు. కుటుంబం కోసం ప్రేమను పంచుతూ కష్టాలను అధిగమిస్తూ కుటుంబంతో పాటు అన్ని రంగాలలో ముందడుగు వేసేది మహిళేనని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అత్యున్నత స్థానం కల్పించి వారికి చేయూతనిచ్చేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో ఆయా ప్రదేశాలలో దేవతలు ఉంటారన్న విషయాన్ని ఎంపీ వివరించారు. ట్రిపుల్ తలాక్ ను రద్దు చేసిన దేశం మన భారతదేశమన్నారు. పురుషులతో సమానంగా ఉండాలని అన్నింటిలో సమానత్వ అవకాశాలు చట్టాలు కల్పించాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించి ఆడపిల్లలను ఆడ పులిగా పెంచాలని ఎంపీ కోరారు. అంతకుముందు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, మహిళా సంఘాల చేతివృత్తుల వస్తువుల ప్రదర్శనశాలలను కలెక్టర్ ఎంపీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ వేడుకల్లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# పోలీసు కుటుంబాల మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్, ఎపిఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్.**



కర్నూలు(విజయ సారథి):అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ , ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ .పోలీసు కుటంబాలకు మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు . మహిళలు, బాలికల భద్రతే ధ్యేయమని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు , ఎపిఎస్పీ కమాండెంట్ 2 వ బెటాలియన్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ గారులు శనివారం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు అమిలియో హాస్పిటల్, కర్నూలు ఒమేగా హాస్పిటల్స్ డాక్టర్ల ఆధ్వర్యంలో పోలీసు కుటుంబాల మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ను జిల్లా ఎస్పీ గారు , ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉచిత మెగా వైద్య శిబిరం ను ప్రారంభించారు మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మాట్లాడారు.ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్పెషలిస్టు డాక్టర్ల చే ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రంగాల్లో మహిళా సాధికారతను పెంపొందించాలన్నారు. వారి కృషిని అభినందించాలన్నారు. లింగ సమానత్వం పై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్యేశమన్నారు. ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ గారు మాట్లాడుతూ... మహిళలు భర్త, పిల్లల గురించే ఎప్పుడూ ఆలోచిస్తారే కానీ మహిళలు ఎప్పుడూ తమ ఆరోగ్యం గురించి ఆలోచించరన్నారు. ఎదైనా అత్యవసరమైతే తప్ప హాస్పిటల్ కు వెళ్ళరన్నారు.మహిళలు సరైన అవగాహన లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మన కోసం, మన ఆరోగ్యం కొరకు రోజూ కొద్ది సేపు సమయం కేటాయించి నడక, యోగా వంటివి చేయాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ గారు, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ కలిసి కర్నూలు అమిలియో, కర్నూలు నందికొట్కూరు రోడ్డులో ఉన్న ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్లను శాలువతో సన్మానించి , మెమెంటోలు అందజేశారు. 2 డిఈకో, ఈసిజి, బిపి, షుగర్, హెచ్ బి, కంటీ పరీక్షలను అమిలీయో హాస్పిటల్ డాక్టర్లు నిర్వహించారు. పాప్ స్మియర్, మమోగ్రఫీ, బి.పి. షుగర్ పరీక్షలను ఒమెగా హాస్పిటల్ డాక్టర్లు నిర్వహించారు. మొత్తం 324 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి , ఉచితంగా మెడిసిన్ ను పంపిణీ అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు అమిలియో హాస్పిటల్ డాక్టర్లు లక్ష్మీ ప్రసాద్, శృతి, రేవతి, విజయలక్ష్మీ, విష్ణుచంద్రిక, మునీరా బేగం, పవన్ తేజ ఒమెగా హాస్పిటల్ డాక్టర్లు ఆదిత్య , శిల్ప, మార్కెటింగ్ టీం షేక్షావలి, రంజిత్ కుమార్, పోలీసు వేల్ఫేర్ యూనిట్ హస్పిటల్ డాక్టర్ శ్రీమతి ఆర్. స్రవంతి , డిఎస్పీలు శ్రీనివాసాచారి, బాబు ప్రసాద్ , ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీ, భాషా, భాస్కర్ రావు , ప్రసాద్, సిఐలు, ఆర్ ఐలు , ఆర్ ఎస్సైలు , మహిళా పోలీసులు , మహిళా హోంగార్డులు మరియు పోలీసు కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన అరుణోదయ స్వచ్ఛంద సేవా సంస్థ

శ్రీకాకుళం(విజయ సారథి):ఆముదలవలస పట్టణంలో స్థానిక ధర్మారావు కోటర్స్ నందు అరుణోదయ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదిలీల ఫౌండేషన్ న్యూ-ఢిల్లీ వారి యొక్క సౌజన్యంతో నిర్వహించిన ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా కే బాలలక్ష్మి రిటైర్డ్ హెల్త్ చీఫ్ ఎడ్యుకేటర్ హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి ధనలక్ష్మి గారి యొక్క అధ్యక్షతన మహిళా సాధికారతకు, ఆర్థిక అభివృద్ధికి, జీవన భృతికి, స్వయం ఉపాధి కొరకై చేతివృత్తులను మొదలగు ఉపాధి శిక్షణ కార్యక్రమాలు పొదుపు సంఘాల ద్వారా 97 వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ స్వచ్ఛంద సేవా సంస్థ మహిళా అభివృద్ధి కొరకు ఎంతగానో కృషి చేస్తుందని సంస్థ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే కాక అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలియజేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రము తెలంగాణలో అరుణోదయ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేకమంది యువతి, మహిళలకు ఉద్యోగ ఉపాధి మార్గాలను, మానవ హక్కుల అవగాహనను, ఆరోగ్య అవగాహన మరియు ఆరోగ్య కంప్నిర్వహించుటలో మా సంస్థ ఎప్పుడూ మహిళా పక్షపాతిగా ఉందని తెలియజేశారు.



ముఖ్య అతిథి కేపీ బాలలక్ష్మి గారు మాట్లాడుతూ భారతదేశంలో మహిళ అర్ధరాత్రి ధైర్యంగా నడిచిన రోజే నిజమైన స్వాతంత్ర్యమని మహాత్మా గాంధీజీ గారు అన్నారు అయితే ప్రస్తుతం దానికి ఎంతో భిన్నంగా పగలు కూడా మహిళ బయటికి వెళ్లి రావాలంటే భయపడే దినాలలో ఉన్నందుకు ఎంతో సిగ్గుతో బాధపడుతున్నావని తెలియజేశారు ,ప్రతి మహిళ ఆత్మస్థైర్యాన్ని పొందుకొని అన్ని పరిస్థితులను కూడా ధైర్యంగా ఎదుర్కోగలిగిన శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాలలో నుండి వచ్చిన ఉత్తమ మహిళలను సత్కరించారు .ఆదిలిలా ఫౌండేషన్ న్యూ-ఢిల్లీ వారి సహకారంతో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణ కేంద్రమునకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. 15 దత్తత గ్రామాలలో ఇండియన్ లెటర్ సి ట్రస్ట్ -చెన్నై వారి ద్వారా నిర్వహిస్తున్న అక్షరాస్యత కేంద్రాలను త్వరలో ప్రారంభిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ అవకాశాన్ని సద్వినియోపరుచుకోమని చెప్పారు రాబోతున్న దినాలలో ఉద్యోగాలు మాత్రమే కాకుండా స్వయం ఉపాధి దిశగా చిన్న చిన్న పరిశ్రమలను, చిన్నచిన్న వ్యాపారములను చేసుకొనే విధంగా ప్రోత్సహిస్తామని సంస్థ డైరెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ చైర్మన్ గంట బుర్న్ ,,కార్యదర్శి అప్పలరాజు కేసారం, సాంబమూర్తి ,రోహిణి ,గోపి శెట్టి రూప ,పద్మ అంగన్వాడీ టీచర్ ,నేతింటి లక్ష్మి హెల్త్ డిపార్ట్మెంట్, గ్రామాల నుండి మహిళలు పాల్గొని ఘనంగా నిర్వహించారు

# సజావుగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

నగరంలోని శ్రీ సత్యసాయి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్అనంతపురం(విజయ సారథి):ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని శ్రీ సత్యసాయి బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.×- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు.- ఈరోజు జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు (జనరల్ విద్యార్థులు) 20,313 గాను 19,829 మంది హాజరు కావడం జరిగిందని జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి, కన్వీనర్ యం.వెంకటరమణ నాయక్ తెలిపారు. 484 మంది గైర్హాజర్ కావడం జరిగిందన్నారు. ఒకేషనల్ విద్యార్థులు 2,438 గాను, 2,301 మంది హాజరు అయ్యారని, 137 మంది గైర్హాజర్ అయ్యారని తెలిపారు. అనంతపురము పట్టణములో ఇద్దరు విద్యార్థులను మాల్ ప్రాక్టీస్ క్రింద బుక్ చేయడం జరిగిందన్నారు. కన్వీనర్ ఉ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి 04 పరీక్షా కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 4 పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు 10 పరీక్షా కేంద్రాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు 14 పరీక్షాకేంద్రాలను, కస్టోడియన్లు 13 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు.



# వైభవంగా స్వర్ణరథోత్సవం



శ్రీశైలం(విజయ సారథి):ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది.కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది.ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని ? ?.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.అదేవిధంగా రథోత్సవంలో నామసంకీర్తన (భజన), గిరిజన చెంచు నృత్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఈనాటి స్వర్ణరథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీయం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు.



